

14-9-73

50 పైసలు



మహేంద్ర సంధు, రేఖ.

ఆకర్షణలతో నిండిన ఆధునిక జీవితం
విసిరే సవాల్‌కు యువతరం ఇచ్చే
జవాబు ఏమిటి? చూడండి....

శ్రీసారథీ & టి.పి.ఆర్. కంబైన్స్



మైనరు బాబు

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: తాతినేని ప్రకాశరావు



నవయుగ

ఉత్తరాలు

ఒక విజ్ఞప్తి

నేను శ్రీ కావ్యకంఠ గణపతిముని (నాయనా) జీవితాన్ని, రచనలను పురస్కరించుకొని ఒక పరిశోధనాత్మకమైన గ్రంథాన్ని ఆంగ్ల భాషలో వ్రాయాలని సంకల్పించాను. ఈ సందర్భంలో తమ సహాయాన్ని అందజేయవలసినదిగా పత్రికా ముఖంగా పాఠక లోకాన్ని కోరుతున్నాను. నాయన జీవిత విశేషాలను గురించిగాని, రచనలను గురించిగాని, వారి వ్యక్తిత్వానికి సంబంధించిన వివరాల్నిగాని ఈ క్రింది చిరునామాకు తెలియజేస్తే చాలా సంతోషిస్తాను. కృతజ్ఞతతో స్వీకరిస్తాను.

గంటి శ్రీరామమూర్తి, ఎం.ఎ.బి.ఎల్.,'కళాకాంత'
అనకాపల్లి. (ఆం.ప్ర.)

* * *

17—8—73 తేది ఆంధ్రసచిత్ర వారపత్రికలో వెనుకవైపు లోపలి అట్టపై 'ముంతాజ్ సమాధి—ఢిల్లీ' అని ఎస్. అంధ్యాలగారు పంపిన ఫోటో ఒకటి ప్రచురించారు. చూడగా కది ఆగ్రాలోని తాజ్‌మహల్ వలె ఉన్నది. 'ఆగ్రా'కి

(46వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938–1972)


శుక్రవారం : 14-9-73
శ్రీ ప్రమాదీచనామ సం|| భాద్రపద బ. ౯. పాడ్యమి,
సంపుటము : 67 సంచిక : 3

స్థాపితం 1908
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1
విడి ప్రతి వెల 50 పైసలు

విషయానుక్రమణిక

ముఖచిత్రం :

'ద్వైదీ బాపూయిజ్' వాటిక


మనిషిని తొక్కి చంపిన ఏనుగు –వార్త
అధిక ధరలు
మీరు నన్నాహ్వానించారు
లేక మిమ్మల్ని మీరే బహుశ ఆహ్వానించుకున్నారేమో
మీరు ఇంత ధనవంతులు ఎలా అయినారు?
నాది కత్రీ వ్యాపారం
ఆంధ్రలో స్వయం ఉపాధి కల్పన పథకాలు చాలా స్వల్ప అభివృద్ధిని సాధించాయి.
విద్యావంతులైన నిరుద్యోగులకి స్వయం ఉపాధి కల్పన పథకం
యువ నిరుద్యోగి
ఎద్దు పాలివ్వదు బాబూ

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

దేశమంటే మనుషులోయ్!

జంటనగరాలలో స్వాతంత్ర్య దినోత్సవం జనంలో నూతనోత్సాహ సంతోషాలు నింపిందనే అనాలి. గవర్నరు శ్రీ ఖండూభాయిదేశాయి, మూడు సైన్య విభాగాల వందనం సికిందరాబాద్ పెరేడ్ గ్రౌండులో తీసుకుంటూండగా, ఫిరంగి 31 సార్లు గర్జించింది. ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే స్థిరమైన ప్రభుత్వం నెలకొనగలదని ఆయన ఆశించారు. స్వాతంత్ర్య దినం ఉదయాన రవీంద్ర భారతిలో ఆకాశవాణి ఏర్పాటు చేసిన 'దేశమంటే మనుషులోయ్' కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులందరూ నవకాలిక క్లిష్టతను, కరవు కాటకాలను తమ కవితలో ప్రస్తావించారు. దీనికి అధ్యక్షత వహించిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి రాజకీయాలలోనే కాక సాహిత్యంలోను తమ ఉన్నతిని నిరూపించుకొన్నారు. గవర్నర్ శాసన ప్రతిధ్వని అన్నట్లు శ్రీ కె. సి. పంత్ 17న తేదీన లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ ప్రతిష్టంభన పరిష్కారం విషయమై 'ఒక రకమైన ఏకాభిప్రాయం కుదిరింది' అని 'అంగీకార పరిధిని విస్తృతం చేశాము' అని అనడంతో స్థానిక రాజకీయ వర్గాలలో ఆశాపాశాంకురాలు మొలకెత్తాయి.

శ్రీ పలూస్కర్ శతజయంతి !

[illegible] శైలిలో ఎందరో శిష్యులకు సంగీతం నేర్పి, భక్తి సంగీత వ్యాప్తికి జీవితం అంకితం చేసిన 1931 లో పరమపదించిన ప్రాభవ సంగీత పరస్ఫూర్తి పండిత విష్ణుదిగంబర్ పలూస్కర్ శతజయంత్యుత్సవం ఆగస్టు 16, 17, 18 హైదరాబాద్ నగరంలో రవీంద్ర భారతిలో కేంద్ర రాష్ట్ర సంగీత నాటక అకాడెమీ యాజమాన్యాన ప్రారంభం కావడం గర్వించదగిన విషయం. ఈ ఉత్సవాన్ని గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ 16న ప్రారంభించారు. భక్తి సంగీతం, సంగీత విద్యలపై పద్మభూషణ పండిత వినాయక రావ్ పట్వర్ధన్ అధ్యక్షతన సదస్సులు జరిగాయి. వీటిలో సంగీత విజ్ఞానం గురించి శ్రీయుతులు పుట్టపర్తి నారాయణాచార్యులు, నోరి నాగభూషణం, మాకల చిన్నసత్యనారాయణ, ఇ. వి. పురుషోత్తమన్ మొదలయిన దాక్షిణాత్య విద్వాంసులు, వినాయకరావ్ వ్యాస్ ధంతాలే, దేశపాండే, భీమశంకరరావు ప్రొఫెసర్ ఆర్. సి. మెహతా, డాక్టర్ బి. సి. దేవ మొదలయిన ఔత్తరాహ విద్వాంసులు పాల్గొన్నారు. ఉత్సవాల మధుర పరిణామంగా 18 రాత్రి విష్ణుదిగంబర్ శిష్యులు శ్రీ వినాయక రావ్ పట్వర్ధన్, నారాయణరావు వ్యాస్‌ల జుగల్‌బందీ కచ్చేరి అపూర్వంగా సాగింది. నారాయణరావు వ్యాస్ సుప్రసిద్ధగీతాలు శ్యామ సుందర మదన మోహన, మత్ జామత్ జా, ఘూంఘట్ ఖోల్ ఆలపించి టికెట్టిలాడే శ్రోతలను ఆనందింపజేశారు. పలూస్కర్ జీవిత ఘట్టాల తెలిపే చలనచిత్రం చూపడం ఆ సంగీతజీవి కృషి సామాన్యులకు తెలియడానికి కారణమయింది. నగర ప్రజలను తరహానందడోలికల్లో ఊపిన అకాడెమీని, తన్నిర్వాహకులు కేంద్ర అకాడమి కార్యదర్శి డాక్టర్ సురేశ్ అవస్థీ అభినందనీయులు!

నిజంగా రక్షకులు!


నగర పోలీసుశాఖవారు, ముఖ్యంగా డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీ కె. విజయరామా రావును, అసిస్టెంట్ కమిషనర్ శ్రీ పి. బాప్జీని మరోకమారు అభినందించడం అందరి విధి. పోలీసుశాఖ ఎంత జాగరూకతతో మెలగుతున్నదో, ఎంత జనప్రియంగా ప్రవర్తిస్తున్నదో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి కనుక. ఇటీవల మెహెందీబజారు నుంచి ఒక అమాయకురాలిని విడిపించి రక్షించినగాథ పోలీసుశాఖ కీర్తికొక పతాక!

మన పిల్లలు!

జూనియర్ చేంబర్స్ అధ్యక్షుడు శ్రీ జి. పి. రఘునాథన్ ఆగస్టు 19న సికిందరాబాద్‌లో ఒకచోట ప్రసంగిస్తూ, తలిదండ్రులు పిల్లల ఎడ ప్రేమతో ప్రవర్తించకపోవడమే నేటి యువకులలో అశాంతికి కారణమై ప్రపంచమంతటా సమస్యలు ఉత్పత్తిచేస్తున్నదని అనడం తలిదండ్రులు ఆలోచించవలసిన విషయం. తలిదండ్రులు తమ సమయంలో కొద్దిపాటి దానిని వారి విషయంలో వినియోగిస్తే ఎన్నో సమస్యలు తీరిపోతాయి. అది లేక, వారు చూడక పోవడం, పెడదారిపడితే కొట్టడంతో తమ బాధ్యత అయిపోయిందని అనుకోడం పొరపాటని మనస్తత్వవేత్తలంటారు. ముందు కన్నా చాలా విషయాలలో సౌకర్యాలు పెరిగాయి కాబట్టి తలిదండ్రులు ప్రేమించడం నేర్చుకోవాలి మన పిల్లలను.

ఉపశ్రుతి

మునిసిపల్ బండివాడు [illegible] ఈడ్వలేక ఈడ్చిలబడుతున్న ఎద్దును కొడుతున్నాడు: 'ఏయ్ తాతా! అసలే అరవై పెట్టవేలే, ఎలా లాగుతుంది ఎద్దు?' అన్నాను. 'హిందీవాలా నట్టు అవలేదేమి? నా పెత్తన కిన్ని బరువులో లేదా నీకు? దాని పేరు లక్ష్మి మాలిమాబా పెట్నా?' అన్నాడు. ●


సంజయ చిత్రాస్
నేను నా దేశం
కథ-మాటలు-దర్శకత్వం
M.S.గోపీనాథ్
నిర్మాత
D.జయవంతరావు
ఆంధ్ర: శ్రీ కళ్యాణి పిక్చర్స్
నైజాం: పి.యస్.ఆర్. పిక్చర్స్
సీడెడ్: శ్రీ గౌరీ పిక్చర్స్
మైసూరు: బి.యం. కంబైన్స్
VIJAYA



సీరియల్

చరితార్థులు

ఎస్.ఎస్.ప్రసూన

జరిగిన కథ

రమణమూర్తి, శేఖర్ బాల్య స్నేహితులు. రమణమూర్తి ఒక కంపెనీలో పని చేస్తున్నాడు. శేఖర్ స్టేట్స్‌కి వెళ్ళి భార్య సుమతితో సహా ఇండియాకు వచ్చి రమణమూర్తిని చూడ్డానికి వచ్చాడు. రమణమూర్తి భార్య ఇందిర, సుమతి ఇద్దరూ స్నేహితులు. శేఖర్‌కి పేకాటపిచ్చి. రమణమూర్తికి అదివాటు చేశాడు. శేఖర్ రిజైన్‌చేసి హైదరాబాదు వెళ్ళడానికి ప్రయత్నాలు చేశాడు. నాన్నగారు పోవడంతో ఊళ్ళోకు బయల్దేరింది ఇందిర పిల్లలతో. అప్పుడే రమణ పేరుతో పేకా ... గాలమందికి కష్టం కలిగించింది. ... వ్యవహారాలు లాయర్‌గారికి అప్పగించి ... శేఖర్‌ని ... తిరిగి వచ్చాడు రమణ. శేఖర్, సుమతి వెళ్ళిపోయాక ఇందిర ... రాజారావుని ప్రేమించింది శిరి. ఇందిర ఆ పేరికి వదిన. వదినతో రాజారావు విషయం చెప్పింది విజయసారథి, శిరీష్ రాజా స్నేహితుడయ్యాడు. కొలకాలం తర్వాత శేఖర్, రమణమూర్తి ఉల్లాసంగా కలుసుకున్నారు. శిరి ప్రవర్తన విజయ సారధిని బాధించింది. శిరి విజయ సారధుల వివాహం జరిగి అత్తవారింటికి వెళ్ళింది. అక్క ... క్లినిక్ తెరిచాడు విజయసారథి, మంచితనంతో ఎక్కువ మందిని ఆకర్షించ సాగారు. ప్రసాదాయ స్థితిలో ఉమవద్దకి వచ్చిన సిరజ ప్రసాదాంచేసి ఉన్నప్పటినుంచి కలిగిస్తుంది శిరి.

18

సిరజ కథ విన్నప్పటినుండి సావిత్ర గాయం రేగి పెరవేసినట్టుగా ప్రాణయం ... తో విలవిలలాడ సాగింది శిరికి.

‘భగవాన్ ఎక్కడ చూసినా ఇదే కదా? దీనికి అంతం లేనేలేదా? అడగనేలేని పాప మేమిటి!

బాధితో ... కళ్ళ ముందు కదలితో స్త్రీ అణిత్వానికి తిరిగే—ఇలాటి మోసగాళ్ళ కబంధ హస్తాల్లోంచి — బలిఐపోయే స్త్రీలను రక్షించేవారే లేరా? దీనికి విముక్తి లేదా? అవి రాత్రింబవళ్ళు ఉషాంతితో తల్లడిల్లసాగింది.

సిరజగాధ విన్నప్పటినుండి సారధిలోనూ అశాంతి చెలరేగింది.

‘సిరజమాదిరే శిరికూడా కాలజారి కలుషితమై పోయిందేమో? తనకా సంగతి చెప్పేధైర్యం లేక — కట్టుకథలల్లి మభ్యపెట్టి వుండవచ్చును. అందుకే ఇన్నాళ్ళు నా దరిచేరటానికి సాహసం కలగదేమో. తను శిరిని పెళ్ళిచేసుకుని పొరపాటు చేయలేదు గదా? ఆ సంగతి ఆమె ముఖంతహా అడుగ లేడు, ముద్దులొలికే ఆమె ముఖంచూస్తే, తనకు అంతులేని ప్రేమే తప్ప కోపం అగదు. అనుమానపు పొరలు తన మనస్సు దావుకైనా వాలు—తన ఈ పిరికితనానికి తన మీద తనకే జాలి — క్రోధం — అసహ్యం కలిగి, ఆశాంతితో విరుకలేని హృదయం కాలగర్భంలో గడిపేది. దీనికి ... ఈ శాంతి నుంచి పారిపోవటానికి అతడి కొక్కటే మార్గం కనపడింది.

* * *

ఆనాటి డెలివరీకేసు చూసి—రాత్రి బాగా పొద్దుపోయాక ఆలస్యంగా ఇంటికి వచ్చిన శిరి—సారధి శిరితో ఇంకా కట్టుకుంటూ తేలిగ్గా వుంటలేమీరా ఆశ్చర్యపోయింది. ముఖ్యమైన కేసులుంటేతప్ప — ఇంతా రాత్రి వరకూ మేలుకుని వుండటం అలవాటు లేదు అతడికి—

మెల్లిగా తోసుకొని మనసులా మెదళ్ళి తలుపుకొని—

‘కుమ్మోనేసుకునా! అమ్మగారు భోజనం చేశారా’ అడిగింది శిరి.

‘లేదమ్మా ఇవాళ పొద్దుటినుంచీ డాక్టరుబాబు బాబు ఇవతలకే రాలేదు. రెండుసార్లు గది గుమ్మం ముందుకెళ్ళి ‘భోజనానికి వస్తారా బాబు అని పిల్చాను’ జవాబు చెప్పలేదు—తలుపు తెరవలేదమ్మా’ అన్నదావిడ. ఆ మాట వినగానే సారధికి వంట్లో బావుండలేదేమోనన్న ఆదుర్దాగా—స్నానం చెయ్యకుండానైనా విప్పుకుండానే శిరి దగ్గరకెళ్ళి తలుపు తట్టింది. తలుపు లోపలి గడియవేసి లేకపోవటంతో—వెంటనే తెరచుకున్నది.

శిరి గదిలోకి అడుగుపెట్టాక కనిపించిన దృశ్యం చూసి దిమ్మెరపోయి—విభ్రాంతపడి నిలబడిపోయింది. అడుగు ముందుకు పడలేదు. క్రోధం — బాధ పెనవేసుకుని—నోట మాటరాక గుడ్లప్పగించి చూస్తూ అలాగే నిలబడింది.

శిరి రావటం సారధి గమనించలేదు. కుర్చీలో కూర్చుని — టేబుల్ మీదవున్న సీసాలో సిగరెట్ బ్రదం గ్లాసులోకి వొంపుకుని, ఏదో తనలో తాను ముద్దముద్దగా గొణుగుతూ త్రాగుతున్నాడు. కళ్ళు విప్పి ఎటూ ఆల్లే వుండి ఎక్కడో శూన్యంలోకి చూస్తున్నట్ల ఆ చూపుచూసి శిరి భయపడింది. మళ్ళీ గ్లాసు నింపుతున్నాడు. శిరి ఇక నిలవలేక ముందుకు వెళ్ళి, గ్లాసు తీసుకోబోతున్న చేతిని గట్టిగా పట్టుకున్నది. అతడు పరిక్కపడి కళ్ళెత్తి శిరివేపు వింతగా చూశాడు. శిరిని చూసేసరికి అతడిమత్తు కొంచెం జారింది. ‘ఏమిటి మీరు చేస్తున్నది? ఇది ఆరోగ్యానికి ఎంత చెరుపో డాక్టరుగా మీకు తెల్సు—



జరిగిన కథ

రమణమూర్తి, శేఖర్ బాల్య స్నేహితులు. రమణమూర్తి ఒక కంపెనీలో పని చేస్తున్నాడు. శేఖర్ స్టేట్స్‌కి వెళ్ళి భార్య సుమతితో సహా ఇండియాకు వచ్చి రమణమూర్తిని చూడ్డానికి వచ్చాడు. రమణమూర్తి గారి ఇందిర, సుమతి ఇద్దరూ ప్రాణ స్నేహితులు. శేఖర్‌కి పేకాటపిచ్చి. రమణమూర్తికి అలవాటు చేశాడు. శేఖర్ రిజైన్ చేసి హైదరాబాదు వెళ్ళడానికి ప్రయత్నాలు చేశాడు. నాన్నగారు పోవడంతో అప్పులు బయటపడింది ఇందిర పిల్లలతో. అక్కడ రమణమూర్తితో పేకాట ఆడటం నాలుగందికి కష్టం కలిగించింది. పేకాట వ్యవహారాలు లాయర్‌గారికి అప్పగించి వెళ్తూ శేఖర్‌ని వెనుకవి తిరిగి వచ్చాడు రమణ. శేఖర్, సుమతి వెళ్ళిపోయాక ఇందిర ఒంటరిగా ఉంది. రాజారావుని ప్రేమించింది శిరి. ఇందిర ఆ పెళ్ళికి వద్దని. వదినతో రాజారావు విషయం చెప్పింది. విజయసారధి, శిరీష్‌రాజ్ స్నేహితులయ్యారు. కొంతకాలం తర్వాత శేఖర్, రమణమూర్తి ఉల్లాసంగా కలుసుకున్నారు. శిరి ప్రవర్తన విజయసారధిని బాధించింది. శిరి విజయసారధుల వివాహం జరిగి అత్తవారింటికి వెళ్ళింది. తల్లి పేర క్లినిక్ తెరిచాడు విజయసారధి, మంచితనంతో ఎక్కువ మందిని ఆకర్షించ సాగాడు. ప్రమాదపు స్థితిలో ఉమవర్మకి వచ్చిన సిరజకి ప్రాణదానం చేసి ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుంది శిరి.

18

సిరజ కథ విన్నప్పటినుండి మానివున్న గాయం రేగి పెలపేసినట్టుగా హృదయం బాధతో విలవిలలాడిపోయింది శిరికి.

'భగవాన్ ఎక్కడ చూసినా ఇదే కదా? దీనికి అంతం లేనేలేదా? ఆడదిచేసిన పాపమేమిటి!

[illegible] — [illegible]

లొంగని అభిమానం తిరిగే—ఇలాంటి మోసగాళ్ళ కబంధ హస్తాల్లోంచి — పడిపోయే స్త్రీలను రక్షించేవారే లేరా? దీనికి విముక్తి లేదా ఎప్పటికి?' అని ఆలోచించవల్లు అశాంతితో తల్లడిల్లసాగింది.

సిరజగాథ విన్నప్పటినుండి సారధిలోనూ అశాంతి చెలరేగింది.

'సిరజమాదిరే శిరికూడా కాబోలి కలుషితమై పోయిందేమో? తనకా సంగతి చెప్పే ధైర్యం లేక — కన్నీ కడలిలో మునిగి వుండవచ్చును. అందుకే ఇన్నాళ్ళూ నా దరిచేరటానికి సాహసం కలగదేమో. తను శిరిని పెళ్ళిచేసుకుని పొరపాటు చేయలేదు గదా? ఆ సంగతి ఆమె ముఖతహా అడుగలేడు, ముద్దులొలికే ఆ మోముచూస్తే, తనకు అంతులేని ప్రేమేతప్ప కోపం అగదు. అనుమానపు ఛాయలు తన మనస్సు దాపుకైనా రావు—తన ఈ పిరికితనానికి తన మీద తనకే జాలి — క్రోధం — అసహ్యం కలిగి, అశాంతితో నిదురలేని రాత్రులు కాలరాత్రులై గడిచేవి. చివరికి అశాంతి నుండి పారిపోవటానికి అతడి కొక్కటే మార్గం కనపడింది.

* * *

ఆ రాత్రి డెలివరీ కేసు చూసి—రాత్రి బాగా పొద్దుపోయాక ఆలస్యంగా ఇంటికి వచ్చిన శిరి—సారధి గదిలో ఇంకా లైటు వెలుగుతూ వుండటం చూసి ఆశ్చర్యపోయింది. ముఖ్యమైన కేసులుంటే తప్ప — ఇంత రాత్రి వరకూ మేలుకుని వుండటం అలవాటు లేదు అతడికి—

వెంటనే సుమలా మెడెక్కి తలెత్తి—

[illegible]! [illegible] భోజనం చేశారా' అడిగింది శిరి.

'లేదమ్మా ఇవాళ పొద్దుట్నుంచీ డాక్టరుబాబు బాబు ఇవతలకే రాలేదు.

రెండుసార్లు గది గుమ్మం ముందుకెళ్ళి 'భోజనానికి వస్తారా బాబు అని పిల్చాను' జవాబు చెప్పలేదు—తలుపు తెరవలేదమ్మా' అన్నదావిడ. ఆ మాట వినగానే సారధికి వంట్లో బావుండలేదేమోనన్న ఆదుర్దాగా—ఎన్ని దుస్తులైనా విప్పకుండానే శిరి దగ్గరకెళ్ళి తలుపు తట్టింది. తలుపు లోపల గడియవేసి లేకపోవటంతో—వెంటనే తెరుచుకున్నది.

శిరి గదిలోకి అడుగు పెట్టగానే ఎదురు కన్పించిన దృశ్యం చూసి దిమ్మెరపోయి—విభ్రాంతవడి నిలబడిపోయింది. అడుగు ముందుకుపడలేదు. క్రోధం — బాధ వెనుకపి-వోటి మాటరాక గుడ్లప్పగించి చూస్తూ అలాగే నిలబడింది!

శిరి రావటం సారధి గమనించలేదు. కుర్చీలో కూర్చుని — టేబుల్ మీదవున్న సీసాలో నుండి డ్రింక్ గ్లాసులోకి వొంపుకుని, సిప్ చేస్తూ ముద్దముద్దగా గొణుగుతూ త్రాగుతున్నాడు. కళ్ళు విప్పి జాలిగా వుండి ఎక్కడో శూన్యంలోకి చూస్తున్నట్లు ఆ చూపుచూసి శిరి భయపడింది. మళ్ళీ గ్లాసు నింపుతున్నాడు. శిరి ఇక నిలవలేక ముందుకువెళ్ళి, గ్లాసు తీసుకోబోతున్న అతని చేతిని గట్టిగా పట్టుకున్నది. అతడు ఉలిక్కిపడి కళ్ళెత్తి శిరివేపు వింతగా చూశాడు. శిరిని చూసేసరికి అతడి మత్తు కొంచెం జారింది. 'ఏమిటి మీరు చేస్తున్నది? ఇది ఆరోగ్యానికి ఎంత చెరుపో డాక్టరుగా మీకు తెల్సు—


సంజయ్ చిత్రాస్
నేను నా దేశం
కథ-మాటలు-దర్శకత్వం
M.S.గోపీనాథ్
నిర్మాత
D.జయవంతరావు
ఆంధ్ర: శ్రీ కళ్యాణి పిక్చర్స్
నైజాం: పి.యస్.ఆర్.పిక్చర్స్
సీడెడ్: శ్రీ గౌరీ పిక్చర్స్
మైసూరు: జి.యం. కంబైన్స్
VIJAYA

లికి కాలు వూయకొంటే చేతులో గ్లాసు తీసుకోబోయింది.

అంతడొక్క విదిలింపుతో ఆమె చేయి త్రోసివేసి గ్లాసు ఎత్తి గొంతులో పోసుకుని, 'హుఁ...నువ్వా నాకు నీతులు చెప్పేది? సిగ్గులేదు! నువ్వా డాక్టరువేగా! నరాలు చిరిగిపోయే బాధతో రాత్రులకు రాత్రులు జంట లేకుండా ఒంటరిగా గడవటం ఎంత దుర్భరమో! ఆరోగ్యానికి ఎంత చేటుపో నీకు తెలియదా! నా ఖర్మానికి నన్ను వదిలి వేసి—నాతో సంబంధ బాంధవ్యాలే లేనట్లు— ఏ నాజీ ప్రియుణ్ని గూర్చి కలలుకంటూ— నీకు నచ్చిన రీతిలో నీవు కాలాన్ని అవలీలగా గడిపివేస్తున్నావు. నా బాధ నీకేం తెలుస్తుంది. నా గూర్చి ఎప్పుడన్నా ఆ చింతేనా? అసలు నీకీ నీకా అవసరమూ లేదు. 'నా మీద ప్రేమ లేదు మొర్రో'మని నువ్వెంత మొత్తుకున్నా, వినకుండా బలవంతంగా నిన్ను చేసుకున్నందుకు—ఇది నాకు శిక్ష, అనుభవించనివ్వు శిక్ష—ప్రేమించానని దగాచేసి ఆడదాని జీవితాన్ని నాశనం చేసే ధూర్తుల్ని ఈ సమాజం ఏమీ చేయలేదు. కానీ మనసారా వలచి, ప్రణయదేవిగా ఆరాధించి జీవితాన్ని అర్పించినవాడికి దొరికే ఫలితం ఇదే—లోకం కూడా ఈ స్త్రీ ప్రేమికుణ్ణి చూసి పరిహసిస్తుంది. పోనివ్వు— నా గురించి నాకు చింతలేదు. నీవు సుఖంగా వుంటే చాలును. నా బ్రతుకేదో నన్ను బ్రతకనీయి' ఇంకా ఏదో అనబోతూంటే—


ఆమె దగ్గరగా వచ్చి అతడి చేయి పట్టుకుని,

'దయచేసి నామాట కొంచెం వినండి—మీరిలా బాధపడి ఇంతగా దిగజారి పోవటానికి నేనే కారణమయితే నన్ను శిక్షించాలి గాని—ఇంతన్యాయానికి లోనుకావటం నేను చూడలేను. నన్ను...నన్ను మీ రేమన్నా చేయండి తలొంచుతాను— బంగారంలాంటి ఆరోగ్యాన్ని నాశనం చేసే తిక్కమాటలు త్రాగుడుకు బానిస కావద్దు. ఒక్కసారి ఈ మొహంలోకి చూసి చెప్పండి (త్రాగనని) కన్నీరు ధారాపాతంగా జారి వక్షాన్ని తడిపివేస్తుంటే వణికే పెదాల్తో, ఆవేదనా ప్రాధేయతగా అన్నదామె.

అతడు చివ్వున తలెత్తి చూశాడు.

మంచు బిందువుల్తో తడిసి విడిచి విప్పారిన నంది వర్ణం పూవులాగా మనోహరంగా వున్న ఆమె మోము చూసి— మోహపరవశుడై—బలవంతాన నిగ్రహించుకుని—తన చేతగాని తనానికి తనమీద తనకే అసహ్యం కలిగి— మొహం తిప్పుకుని—

'నిరాశతో మండే నాగుండెల్ని చల్లపరిచి సేదదీర్చే ప్రేమపూరితమైన హృదయం నాక్కావాలి. అది నీదగ్గర లేదు. ఇక నీ రుకిన్ని మాటలు. నాకు వెన్నెలి— ప్రేయసి. శాంతి నిచ్చే దేవత అన్ని—అన్నీ నాకు ఇదే' అతడి చేయి గట్టిగా పిసాను



చరితార్థులు

విలపిస్తున్నది.

ఆమె దుఃఖాన్ని అణచుకుంటూనే

"వద్దు! మీరలా అనవద్దు. మీరు మళ్ళీ తాగితే నామీద ఒట్టు" చివరి ప్రయత్నంగా అన్నది.

అతడు కళ్ళు విప్పార్చి ఆమె వంక చూసాడు. మరుక్షణంలో అతడి చేతిలో సీసా ఎగిరి బలంగా గోడకు కొట్టుకుని తునాతునకలైపోయింది.

'ఛీ...దుర్మార్గురాలా ఇందులో కూడా నాకు శాంతి లేకుండ చేశావు. ఇంక వెళ్ళిపో ఇక్కడ్నుంచి' అంటూ టేబిల్ మీద తల వాల్చుకు హృదయభారం తీరేట్టు ఏడవసాగేడు. అతణ్ణి వారించే ధైర్యం లేక— పైట చెంగు నోట కుక్కుకుని గబగబా తన గదిలోకి వచ్చి మంచం మీద వాలిపోయింది శిరీష్.

కన్నీటితో దిళ్ళు తడిసిపోతూంటే — అశాంతి నా గుండె నిగసి వడుతూ—వూపిరాడక ఉక్కిరి బిక్కిరైపోతూంది. గత జీవితపు సంఘటనలు కత్తిపోట్లులాగా మనస్సును కోస్తూంటే— ఆగలేని బాధతో విలవిలా కొట్టుకుంటూంది.

* * *

రాజా— రాజా, ఎంత పాపిష్టివాడు? వాడెందుకు తన జీవితంలోకి వచ్చాడు! వాడి మూలంగానే తన బ్రతుకిట్లా అయింది. తన మనస్సును ఆకర్షించిన రాజా దుర్మార్గపు ప్రవర్తనే — తననింత కఠినురాలిగా మార్చివేసింది. మగవారి పట్ల —తనలో పేరుకున్న అపనమ్మకము — కసి — ద్వేషము ఎంత ప్రయత్నించినా వదలటం లేదు.

పాపం సారధి? తన ప్రేమ కోసం ఎంత వెంపర్లాడుతున్నాడు! తనకు ఇష్టం లేదని అతడికెంత కోరికగా వున్నా — తన ముందెప్పుడయినా తనకటానికి ముందకు రావటం లేదు. అతని వోర్పుకి చేతులెత్తి మొక్కాలనిపిస్తుంది తనకు. మరో మగవాడే అయినట్లయితే బలవంతంగా తనని కొట్టి, తిట్టి లోబరుచుకునేవాడే. ప్రేమే దైవం అంటారు — దైవత్వం మూర్తీభవించిన సారధి కాబట్టే — నాలుగేళ్ళు నిరీక్షించాడు. పాపం సారధి తప్పేమీ లేదు. తనే మూర్ఖత్వంతో అతణ్ణి బాధ పెడ్తోంది. చేతికి అందుబాటులో వున్న అమృతభాండాన్ని అందుకోలేక — ఎన్నడో వాలికిపోయిన కాంకూటం విషాన్ని గూర్చి భయపడ్తోంది. మంచితనానికి మారుపేరైన సారధి ఇలాంటి పాడు అలవాటుకి లోనై తన మయాడుంటే—ఎంత భరించలేని ఆవేదన హృదయాన్ని సంక్షోభితం చేసి వేసిందో! తనను మనసారా కోరి దరి చేరిన అతడి మనస్సౌందర్య సీమలో వేయి రేకుల రోజాయై వికసించి—సురభిళ సౌరభాల్ని వెదజల్లి — మరంద బిందువుల మత్తుతో అతిణ్ణి ముంచి పరవశుణ్ణి చేసి— ఆనందడోలికల్లో హాయిగా తూగించి— శృంగార రసాధి దేవతయై సంతృప్తిని— హాయిని అందివ్వటానికి మారుగా — అతడి గుండెల్లో కంటకం మారి — బ్రతుకునే బాధావహం చేసివేసిన తన అజ్ఞానానికి— క్రూరత్వానికి ఎంత శిక్ష విధించినా చాలదు—'స్త్రీ తను ప్రేమించిన మగవాడి వలనకన్నా—తనని ప్రేమించిన మగవాడి వలనే ఎక్కువ సుఖపడుతుంది' అంటారు. అందుకే సారధి చాచిన చేయి అందుకునీ— తను సుఖపడి—అతణ్ణి సుఖపెట్టటంలో తన బతుకు పునీతం కావాలి. ఇప్పటికయినా— తనలో వివేకం మేల్కొని, కాలాతీతం కాకుండా తనకళ్ళు తెరుచుకోటం తన అదృష్టం, నిజానికి సారధిపట్ల తనకేమీ ద్వేషం లేదు సరికదా గుండెనిండుకూ గౌరవంతో కూడిన కృతజ్ఞత వున్నది. కానీ— రాజపట్ల ఏర్పడిన ద్వేషమే సారధి దరనేరనీయటం లేదు. తన మనస్సు అందుకు సారధి పరోక్షంలో సారధిపట్ల తనలో కలిగిన భావ సంచలనమే తార్కాణం— ఆ ఒడికోసం అంతగా ఎదురుచూసి తీరా అతడొచ్చేసరికి మళ్ళా తను యధావిధిగా మారటానికి— తన అహం — నిర్లక్ష్యమే నేమో. లేదా అతడి సమక్షమే తనకు తృప్తి కలిగించి వుండవచ్చును. ఏమైనా...ఇక ఈ కృత్రిమ జీవితానికి స్వస్తి చెప్పి సారధికి అన్నివిధాల అర్ధాంగియై నిజమైన జీవితాన్ని గడపాలి. అందులోనే ఆనందము శాంతి వున్నాయి. ఇన్నాటి ఈ జీవితం తనకూ అశాంతిగానే వున్నది. బార్డులో రోగులమధ్య గడిపే సమయంలో కొంత వుత్సాహం కలిగినా— ఇంటికి వచ్చేసరికి ఏదో ఒంటరితనం పీకుతూ వుండేది.

తనకేం కావాలో తనకే తెలిసి అయో మయస్థితిలో ఇన్నాళ్ళు జడప్రాయంగా గడిపింది. ఇక జీవితంలో చైతన్యం తెచ్చుకోవాలి. దుస్వప్నంలాటి రోజుల్ని గతంలోకి నెంపివేసి ఆనందపు పరిహద్దుల్లోకి అడుగు పెట్టాలి.

అనురాగంతో స్వాగతం ఇచ్చే సారధి చేతుల్ని ఆనందంగా అందుకుని — అతడి సాహచర్యంలో జీవితాన్ని పండించుకుని పరిపూర్ణం గావించుకోవాలి.

ఆమె ఈ నిర్ణయానికి వచ్చేసరికి తెలతెలవారుతూంది.

ఆమె హృదయంలో రాజా స్మృతి మీద శాశ్వతంగా తెరవాలింది.

* * *


ముసో అంబరాన అలముకున్న తిమిరావళి విచ్చిపోతూ రాగరంజితమైన అరుణకాంతుల్లో హృదయం మలిన రహితమైన వెలుగు రేకులు నిరిసి — సారధికై కొత్త ద్వారాలు తెరుచుకున్నాయి — శిరీష్ ఎదలో...

రేయంతా ప్రకృతి కాంతకూడా ఇలాటి భావ సంఘర్షణకే లోనైనట్లుగా చీకటి తెరలు విచ్చిపోయి—అరుణకాంతుల్లో బాలభానుడు వుదయించాడు. దివకరుని రాకకు స్వాగత గీతాలు గానం చేస్తున్నట్లుగా — పక్షుల కలకూజిత ధ్వనులు — మనోహరమైన వీణారవాలై రవళించాయి.

కిటికీ దగ్గరగా నిలబడి బైటకు చూస్తున్న శిరి—

సౌందర్య విలసితమైన ఉషోదయాన్ని హర్షపులకిత నేత్రాలతో విభ్రాంతిగా చూస్తోంది. సాధారణంగా ఆమె వుదయం ఏడుగంటలకు గాని నిదుర లేవదు. మనోహరమైన ఉదయ సంధ్యాశోభ చూసే అవకాశం ఆమెకు ఎన్నడూ కలగలేదు. అందుకే కళ్ళింత చేసుకుని చూస్తూంది.

ఇంటిముట్టూ వున్న మామిడిచెట్లు కొత్త చివుళ్ళు తొడిగి వొత్తుగా పూసిన పూలగుత్తులు వగరు వాసనలు చిమ్ముతూ వయ్యారాలు పోతున్నాయి. లేతమావి చివురులు కడుపార విందుభోజనాలు చేసి తృప్తి చెందిన ఒక గాయక బృందం సుకుమారమైన తమ కంఠాలు సవరించి మధుర మంజులమైన గానలహరి దశదిశలా


మానవ జీవితాలు దేవుడు వ్రాసిన వ్రాతలకు
ప్రతిరూపాలు. అయితే
దేవుడు వ్రాసిన వ్రాతలను
ఆ దేవుడు కూడా
మార్చలేడా ?
FALGUNA
ఫల్గుణా కంబైన్స్
రాముడే దేవుడు
దర్శకత్వం: బి.వి.ప్రసాద్
నిర్మాత: పి.ఏకామ్రేశ్వరరావు
నిర్వహణ: యం.కె.రాధ
లక్ష్మీ ఫిలింస్
Rama Rao Arts
LAKSHMI PUBS

చరితార్థులు

పారిస్తున్నాయి. ఆ తన మాధుర్యానికి ఆవంద తరంగితమైన గుండె పులకరిస్తుంగా — మతు నిండిన మనస్సు విలాసాలకి వన సుందరి — మారి చివురుల చీర — విరుల తీవెల రైకతో నూతన వధువులా సింగా రమై — వసంతపు కొదకు నీదు రు తెన్నులు చూస్తున్నట్లున్నది. ఈ అట్టి హానమంతా వసంతబుతువు ఉదకుహాన్ని తెలుపు వేయటం కాబోలునని తనలో తను నవ్వుకున్నది శిరి. తన చుట్టూ పరుచు కున్న ఇంత అందాన్ని చూడలేని — తన అంధత్వానికి సిగ్గుపడింది. చిన్నని పవలు గాలిసి — బొండుమల్లెల దానవ నాసికా పుటాల్ని పుక్కిరిబిక్కిరి చేస్తే — కిటికీ లోంచి వంచి మల్లెపొద వంక చూసింది ఆమె — తీవ తీవ చివురించిన మల్లె పొద మీద ఆకసం నుండి జారిపడిన నక్షత్రాల్లాగ అక్కడక్కడా మిలమిలా విచ్చిన మల్లెలు. నక్కూర నవ్వుతున్నాయి. మల్లె చివురించి మొగ్గ తొడిగిందే అప్పుడే — లోటు మారి అయినా చెప్పలేదు. అనుకుంటూ ప్రకృతి శోభలో లీనమై పైమరచిన శిరికి —

హాస్టల్ రేడియో నుండి గట్టిగా వార్తలు వినరావటంతో — 'అరే అప్పుడే సారథి వచ్చినట్లున్నారు, ఇంతసేపు ఇక్కడ నిలబడిపోయానేమిటి?' అని నొచ్చుకుంటూ — గబగబా గది తలుపు తీసుకుని బాత్ రూమ్‌కు పరిగెత్తింది. శిరి మొహం కడుక్కుని స్నానం చేసి వచ్చేసరికి — వంటామె కాఫీ, టిఫిన్ టేబిల్ మీద సర్ది పెట్టింది. అప్పటికే అక్కడ కుర్చీలో కూర్చుని పేపరు చూస్తున్నాడు సారథి.

శిరి రోజూవలె అతణ్ణి పలకరించలేక పోయింది. మౌనంగా టిఫిన్ ప్లేటు అతడి ముందుకు త్రోసి — తలవంచుకుని తినసాగింది. తల వొంచుకుని కంటి కొనల్లోంచి సారథిని చూస్తున్న శిరి — ఆనాటి అతణ్ణి చూస్తున్నట్లుగా — క్రొంగొత్త భావాలు తీసెలు సాగి — అనురాగ పూర్ణమైన మనస్సు ప్రతిఫలించే అరుణారాగం అందుకొన్న కనులతో — మాటి మాటికీ చూస్తుకుంటూ విలాసో టిఫిన్ ముగించి — కాఫీకప్పు అందుకున్నాడు అతి!

సారథి కూడా అలానే చిలిపిగా చూస్తూ — చిరుదాటిన కళ్ళు అరెడి చిరునవ్వుతో చెప్పాడు. అంతట — పరితాపం మోమున గోచరించే — శిరివంక చూసే ధైర్యం లేనట్లు పేపరు మొహానికి అడ్డుపెట్టుకు న్నాడు — చివరి కడదే గొంతు సవరించుకుని ధైర్యాన్ని తెచ్చుకుంటూ.

'శిరీ — రాత్రి జరిగినదానికి చాలా పశ్చాత్తాపపడుతున్నాను. ఇంకెన్నడూ అలా జరుగదని హామీ ఇస్తున్నాను. నీ మనస్సు నొప్పించినందుకు క్షమించు' కంఠంలో మృదుత్వం తొణుకుతూంటే మెల్లిగా అన్నాడు.

'కాదు — కాదు — మీరే నన్ను క్షమించాలి — తను రాగ పూర్ణమైన మీ మనస్సు అర్థంచేసుకోలేని మూర్ఖురాల్ని — మిమ్మల్ని అనవసరంగా బాధపెట్టాను. నా తప్పు తెల్సుకుని — మనస్ఫూర్తిగా నా హృదయాన్ని మీకు అర్పిస్తున్నాను' అని చెప్పాలనుకునీ — పెదవులలో పదాలు పెడలేదు.

ఆమె మౌనాన్ని — వేరుగా అర్థం చేసుకున్న సారథి ఆమెకు కోపం పోలేదు కాబోలనుకుని మళ్ళా ఏమో అనబోయాడు.

అంతలో ఆస్పత్రి బాయ్ పరుగున వచ్చి 'పక్కవూరులో కరణంగారికి ఏదో జబ్బు చేసిందని — డాక్టరుగార్ని వెంటబెట్టుకు వెళ్ళటంకోసం మనుషులొచ్చారని' చెప్పాడు. ఆ మాట వినటంతోనే సారథి, శిరి ఇద్దరూ లేచి వాకిట్లోకి వచ్చారు.

ఆస్పత్రిలో క్రితంరోజు చేరిన 'హి. బి. పి.' పేషంటుకు ఇవ్వాల్సిన ట్రీట్‌మెంటు వివరించి — త్వరగానే వస్తానని శిరికి చెప్పి — ఆ వచ్చిన మనుషులతో కారులో కూర్చున్నాడు సారథి.

* * *

సారథి వచ్చేసరికి రాత్రి తొమ్మిది గంటలు దాటింది. స్నానం — భోజనం ముగించి — చిన్నగా రేడియో ట్యూన్ చేసి — అలసటగా సోఫాలో వాలి — తను వ్రాసిన కేసుషీటులు శిరికి చెప్తున్నాడు. రోజంతా శ్రమించిన శరీరానికి కాస్త విశ్రాంతి కలిగేసరికి అతడికి తెలియకనే కళ్ళు మూతలుపడ్డాయి. అలా ఎంతసేపు గడిచిందో — పులిక్కిపడి కళ్ళు విప్పి చూసేసరికి శిరి అక్కడలేదు. రేడియో ప్రసార సమాప్తి అయినట్లు మౌనంగా

[illegible]
న్నదని తను తనబెడ్ రూమ్‌లోకి వచ్చాడు. గదిలో ఏదో లోపించినట్లుగా బోసిగా వున్నది. ఏమిటా? అని చుట్టూ చూసి తన మంచం అక్కడ లేకపోవటం గమనించి—ఒక్కసారి నిద్రమత్తు విడిపోయి—కళ్లింతచేసుకుని ఆశ్చర్యంగా చూసి—అర్థంకాక చికాకుపడ్డాడు. శిరి గదితలుపులు చేరవేసివున్నాయి—వెళ్ళి ఆమెను అడగాలనుకుని ఆమె గదివాకా వెళ్లి. అంతలోనే అభిమానపడి వెనక్కొచ్చి సోఫాలో కూచున్నాడు. కాస్సేపటికి ఏమనొచ్చి లేచి అటూ ఇటూ పచారుచేసి, శిరి గదిలో ఇంకా దీపం వెలుగుతూ వుండటంచూసి—ఏమి చేస్తున్నదో చూద్దామని—శిరి గది దగ్గరకు వెళ్ళి గది తలుపులుతోసి గుమ్మంలో నిలబడ్డ సారధి కళ్ళు నిశ్చేష్టమై విభ్రాంతిగా అచేతనుడై అలాగే నిలబడి రెప్పవేయటం కూడా మర్చిపోయాడు.

తన మంచం శిరి మంచానికి జతగా వేసివున్నా. రెండు మంచాలమీద పాలమీగడలాటి తెల్లని దుప్పట్లు పరచి—అక్కడక్కడా, సన్నజాజులు—గులాబి రేకలు చల్లివున్నాయి శిరి కుర్చీలో కూర్చుని టేబిల్ లైట్లు వేసుకుని పుస్తకమేదో చదువుతున్నది. రేడియోగ్రాంనుండి శ్రీ శివప్రోక్తమైన పద్యావళి వినవస్తున్నాయి.

ఇందాకా భోజనం చేసేప్పుడు సరిగ్గా గమనించలేదు గాని — ఆమె అలంకరణలో కూడా ఏదో నూతనత్వం కనిపిస్తోంది. తలంటుకున్న జుత్తు—వదులుగా జడవేసి—మల్లెలు—మరువం కలిపి కట్టిన పెద్ద మాల తలలో తురుముకున్నది. దోసెడు వెడల్పుజరీ అంచుగల కనకాంబరం కలరు చీరె దానికి మాచి అయ్యే చోళీ వేసుకున్నది. పెళ్లినాడు అత్తగారు సంబరపడి పెట్టిన కెంపుల నెక్లెస్ (అది వీళ్ళెవరూ పెట్టుకోలేదు) తెల్లని మెడలో అందంగా అమరి—అరుణకాంతులు మెడ మీద ప్రతిఫలిస్తూ వింతగా మెరుస్తూంది.

ఇలా చూసే శిరేనా ఈమె! లేక కావనకాన భూమి మీద అవతరించిన దేవకన్యా? అన్న భ్రాంతిలో పడ్డ సారధి తలపులకి తానే మరిచి ఆమె వంక చింతన చూస్తూ అలాగే నిలబడిపోయాడు. [illegible]గా హాంచుకుని పుస్తకంలో లీనమై చదువు

[illegible] రాత్రిపూట వొంటరితనమకున్న, [illegible] [illegible]తో ముడుచుకుపోతూ — తల పక్కకి వాలిన నాలికా పుటాలకు [illegible] [illegible] [illegible]కుని నిలబడింది. ఆమె నిల్చున్న [illegible]

ఉత్తమ గృహస్థుని ధర్మపథం



బులుసు వెంకటరమణయ్య

బ్రహ్మచర్యం, గృహస్థాశ్రమం, వానప్రస్థం, సన్న్యాసం అనే భేదాలతో ఆశ్రమాలు నాలుగున్నాయి. వీటిలో బ్రహ్మచర్యానంతరం గృహస్థాశ్రమాన్ని స్వీకరించవలసి ఉంటుంది. గృహస్థుడై ఉన్నప్పుడే మానవుడు సర్వవిధాలా తోటి మానవులకు సహాయపడడం సాధ్యమవుతుంది. ఇంటికి వచ్చిన అతిథులను ఆదరించడం, అంగవైకల్యంతోనూ దారిద్ర్యంతోనూ బాధపడుతున్నవారికి సహాయపడడం అతడి ముఖ్యం. లోకంలోని [illegible] విడిచిపెట్టి, అరణ్యంలో నివసిస్తూ ఉండిన మహామునులుకూడా ఆశ్రమానికి వచ్చిన అతిథులకు అర్ఘ్య పాద్య [illegible] సత్కరించేవారు!

ఇలా అతిథులను గౌరవించడానికి గృహస్థుడు గొప్ప ఉత్తమగుణాలను కలిగి ఉండాలి. ఆ గుణాలున్నప్పుడే అతడు ఉత్తమ గృహస్థు అనిపించుకుంటాడు.

'దయా లజ్జా క్షమా శ్రద్ధా
ప్రజ్ఞా త్యాగః కృతజ్ఞతా
గుణా యస్య భవంత్యేతే
గృహస్థో ముఖ్య ఏవసః'

'హృదయంలోని దయ, సిగ్గు, ఓర్పు, కార్యములందు శ్రద్ధ, సమయోచితమైన తెలివి, దానం చేయుట, చేసినమేలు మరువకుండా ప్రవర్తించడం — ఈ ఏడూ ఉత్తమగుణాలు. ఇవి ఉన్నవాడే ఉత్తమ గృహస్థు' అని దీని భావం.

[illegible] ఉన్నవారియెడలనూ, [illegible] యందమా మాత్రమేకాకుండా సర్వప్రాణుల యందును కరుణ ఉండడం మొదటిగుణం. గృహస్థు దీనిని గమనించాలి.

రెండవది లజ్జ. తనకేమీ తెలియకపోయినా, తానేమో గొప్పగా ఇతరులకు ఉపకారంచెయ్యలేదని మనస్సులో అనుకోవడం లజ్జ. ఇతరులు తన్ను కొనియాడితే సంకోచపడడమూ, తలవంచుకోవడమూకూడా లజ్జయే!

మూడవది ఓర్పు. ఏ కార్యమైనా తొందరపడకుండా నిదానించి చెయ్యడమూ తప్పు చేసినవారు ఏమన్నా, తొందరపడక సహించడమూ క్షమయొక్క లక్షణం.

ఏ పని చెయ్యదలచినా ఆ కార్యంపట్ల ఆసక్తి ఉండాలి. ఆ పనిని తీరాలవరకు నడపగలనూ, అలా చెయ్యగలననే విశ్వాసమూ ఉండాలి. ఇట్టిదే శ్రద్ధ అనిపించుకుంటుంది.

సమయోచితమైన బుద్ధినే ప్రజ్ఞ అంటారు. అట్టి బుద్ధితో అప్పటికప్పుడు తక్షణ ఆలోచన కలుగుతూ ఉండాలి. అందువల్ల సమయోచితంగా కార్యాలు నెరవేర్చడం సాధ్యమవుతూ ఉంటుంది.

ఇతరులకు దానధర్మాలు చేయడం త్యాగం. దీనివల్ల పరోపకారం జరగడమేకాక కీర్తిప్రతిష్ఠలు కలుగుతాయి.

ఇతరులు తనకు చేసిన మేలు జ్ఞాపకముంచుకొని, తదనుకూలంగా ప్రవర్తించడం కృతజ్ఞత. మేలు మరచిపోవడం కృతఘ్నత అవుతుంది. కృతఘ్నత అపకీర్తికి మూలహేతువు. ●

[illegible] మనస్సుకై —

'ఆ, వాడేనా — ఇన్నాళ్ళకు నామీద ఇంతటి దయ కలిగిందా?' అన్నాడు మాధవుడు చేతిలో మతాబాలా ఆమె చిరునవ్వుతో కళ్ళల్లో కళ్ళు కలిపి చూస్తూ —

అతడి మృదుహాస్యం స్పర్శకు — ఆనంద తరంగితమై — పులకరించి విడిచి విస్ఫారిత హృదయమునూన్ని — అతడి పాదాలకు పూజాపుష్పంగా సమర్పించి — కన్నీటి బిందువుల్తో పాదాలు అభిషేకిస్తున్నట్లు — కన్నీరు చెక్కిళ్ళమీదకు జారగా — వంగి అతడిపాదాలకు నమస్కరించింది.

అతడు గబాల్న వంగి ఆమెను పైకెత్తి పట్టుకుని లేవనెత్తి,

'అక్కడ కాదు — ఇక్కడా నీకు చోటు' అని గుండెకు హత్తుకున్నాడు.

ఇంక మళ్ళీ దొరకదేమో 'వదిలితే పారిపోతుందేమో' అన్నంత — బిగి, ఆనందంతో, అనురాగంతో — మరీ మరీ — ఆమెను పొదివి పట్టుకున్నాడు హృదయానికి.

ఆమె ఇన్నాళ్ళు అతడికి దూరంగా ఉండి కష్టపెట్టినందుకు పశ్చాత్తాపంగా — తనలో అణువణువూ అతడికి అర్పణచేసి — అతడిలో విలీనమైపోయి — తన వ్యక్తిత్వం — అతడి వ్యక్తిత్వంలో కలిసిపోయి అద్వైతమై పోవాలని — ఆమెకింక సర్వమూ అతడే — [illegible] మరి వసిలేదన్నట్లు — నేలను పూలతివాచీగా పరచుటూ [illegible] మోయి ఆమె గుండెల్లో దాచుకుని అతని దరి [illegible] కరిగిపోయిందో

భావోద్యానమునందు క్రొత్త వసంతం
బందిళ్ళలో కోరికల్
తీవల్సాగెను పూలు పూచెను;
రసార్ద్ర భావ చేతమ్ములో
నీవే నేనుగ నేనె నీవుగ అంతంగ
యానంద ప్రాప హా
ప్రాప్తించిన పంక్తి క్రింద పుం
కించెన్ పూర్వ పుణ్యాలు;

(కరుణశ్రీ)

రేడియో గ్రామఫోనుండి వినవచ్చిన ఆ మధుర మంజులమైన పద్యాలు విన్న సారథి మనస్సులో [illegible] ఆనంద భాష్పాలుగా [illegible] ముఖ్యం తలక్రిందా [illegible] ముంచెత్తాయి.

(ఇంకా వుంది)

తీయమాని సమ్మోహనంలా ఉన్నది సారథి స్వప్నం. కదిలితే కల కరిగిపోతుందేమో అన్నట్లు సారథి,

[illegible] — [illegible] పాదాలు [illegible] దేవుడిపోయింది.

[illegible]

చరితార్థులు

సారథి ఒక్కొక్క అడుగే లెక్కపెట్టి వేస్తున్నట్టు ముందుకు నడిచివచ్చి తిరుముందు నిలబడి, కన్నీటిని ఆనందంతో [illegible]

[illegible]

రంగుల కల

జి. పరిమళా సోమేశ్వర్



'మధుమతి దగ్గర నుంచి లెటర్ వచ్చింది.' అమ్మ చెప్పిన వార్త వినగానే అప్పుడే కాలేజీనుండి యింటికి వచ్చిన రేఖ ఆనందంతో కెవ్వున కేక వేసినంత పని చేసింది.

'ఏది? లెటరెక్కడ పెట్టావ్?' అంటూ ఆత్రంగా అడిగింది.

'ఏమిటే ఆ హడావిడి? నువ్వు చదువుకునే టేబులుమీద ఉంది. పోయి చూడు, జాగ్రత్త! ఏమిటా పరుగు? క్రిందపడి మోకాళ్ళు విరగ్గొట్టుకునేవు...' అమ్మ హెచ్చరికలను వినకుండానే పరుగు పరుగున తన గదిలోకి వెళ్ళింది రేఖ.

చేతిలోని పుస్తకాల బ్యాగును మంచం మీదకు గిరాటు వేసింది. టేబుల్ మీద పేపర్‌వెయిట్ క్రింద ముచ్చటగా, అందంగా ఉన్న లేతరంగు కవరును చూస్తూనే ఆమె కళ్ళు ఆనందంతో మెరిసి మెరిసి నయే. ఆమె గుండె వేగంగా కొట్టుకుంటోంది.

'మధుమతి! మధుమతి!' అంటూ ఆమె గుండె మధురంగా కులుకుతోంది.

అబ్బ! ఎన్నాళ్ళయింది మధుమతి ఉత్తరం వచ్చి! నెలరోజులు! ఈ నెల రోజులలోను తను నాలుగు ఉత్తరాలు వ్రాసింది మధుమతికి. ఉత్తరాల సారాంశమంతా ఒకటే! 'మీ దగ్గరనుండి వెలువడే ఉత్తరంకోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. నా ఆశను నిరాశ కానీయరని ఆశిస్తున్నాను.'

పాపం మధుమతికి ఎన్ని పనులు! ఎంత హడావిడి! తనలాంటి పాఠకులు ఆమెకి ఎన్ని వందలమంది ఉన్నారో! అయినా తీరిక చేసుకుని నెలకు ఒకటో రెండో ఉత్తరాలు వ్రాస్తూనే ఉంటుంది తనకి. బహుశా తన 'పోరు' పడలేక ముద్దు చెల్లించుకునేట్టు వ్రాస్తుందేమో తనకి. ఏలాగైనా వ్రాయనీ తనకు కావలసింది ఆమె స్వదస్తూరితో వ్రాసిన ఉత్తరం. ఆ ఉత్తరం వ్రాయటానికి ఆమె ఎంతైనా విసుక్కోనీ, ఆఖరికి తిట్టుకున్నా సరే తనకేం కించ పడదు. తనకి కావలసిందల్లా ఆమె ఉత్తరం; అందులో ముత్యాలసరాల్లా ఉన్న ఆమె వాక్యాలు; వాటిలోనుండి తొంగి చూసే అత్యద్భుతమైన ఆమె మేధస్సు.

అసలు మధుమతి వంటి సుప్రసిద్ధ రచయిత్రి రచనలు చదివి వాటిని పూర్తిగా అర్థం చేసుకోవటమే ఒక గొప్ప విషయం. కేవలం అర్థం చేసుకుని ఊరుకోవటం కాక తను ఆమె రచనలద్వారా ఏమి గ్రహించిందో దానిని అందంగా, వివరంగా విమర్శనాత్మకంగా ఆ రచయిత్రికే విప్పి చెప్పగలగటం మరో గొప్ప విషయం. తన అభిప్రాయాలను చదివి, ఆమెమీద తనకుగల శ్రద్ధాసక్తులను గుర్తించి తనకి ఆదరంగా ఆమె ఉత్తరం వ్రాయటమే మహా వరంగా భావిస్తుంది రేఖ.

రేఖ బియ్యే ఫైనలియర్ చదువుతోంది. ఇంటరువరకూ సైన్సుతో బియ్యే చదువుతున్న రేఖ తెలుగులో వెలువడే వార్తా మాస పత్రికలన్నిటినీ అక్షరం వదలకుండా చదువుతుంది. అయినా ప్రతి రచనమూ చదివినప్పటికి ఆమెకు నచ్చే రచనల సంఖ్య మాత్రం చాలా కొద్దిమాత్రమే. ఆ కొద్ది రచనలలో మధుమతి రచనలు ముఖ్య

కొస్తావని.

మధుమతి చేతిలో ఎలాంటి యితివృత్తమైనా సరే అద్భుతంగా రూపు దిద్దుకుంటుంది. ఎంతటి అతి సామాన్యమైన విషయాన్నైనా అందంగా, అందరిచేత చదివించి, మెప్పించే విధంగా వ్రాయటంలో ఆమె కామే సాటి. నిత్య జీవితంలో ఎదురయ్యే ప్రతి చిన్న సంఘటననూ ఎంతో నిశితంగా పరిశీలించి దానిని గురించి యితరు లెవ్వరూ ఊహించని పద్ధతిలో హృదయానికి హత్తుకుపోయేలా వ్రాసే మధుమతి అంటే రేఖకు ఎంతో అభిమానం, గౌరవం.

ఆమె రచనలను చదువుతున్నకొద్దీ క్రమంగా ఆమె రచనకన్నా ఆమె రచనలలో వ్యక్తమయ్యే వ్యక్తిత్వమే రేఖ నెక్కువగా ఆకర్షించసాగింది. ఇంత అందంగా వ్రాసే ఆ రచయిత్రి ఎంత అందంగా ఉంటుందో! ఇన్ని గొప్ప విషయాలను గురించి వ్రాసే ఆమె హృదయం ఎంత గొప్పదో! లక్షలాది పాఠకులను ఆకర్షించే రచనలు చేస్తున్న ఆమె వ్యక్తిత్వం ఎంత విశిష్టమైనదో! ఇలా ఆలోచించుకుపోతున్న రేఖకు మధుమతి మీద ఎంతో గౌరవం ఏర్పడసాగింది. ఆమెతో ఎలాగైనా పరిచయం చేసుకోవాలన్న కోరిక కలిగింది.

మధుమతి వ్రాసిన సీరియల్ నవల అచ్చవుతున్న పత్రికకు వ్రాసి ఆమె అడ్రెసు తెలుసుకుంది. మధుమతి విశాఖపట్టణంలో ఉంటుందన్న విషయం తెలిసేక రేఖకు కొంచెం నిరుత్సాహం కలిగింది. ఎక్కడి హైదరాబాద్, ఎక్కడ విశాఖ! కనీసం తనకు తెలిసిన బంధువులన్నా లేరు విశాఖలో—ఒకసారి ఆ ఊరు వెళ్ళి అలాగే మధుమతిని చూద్దామంటే!

ఆమె మీద ఎంత అభిమానం ఉంటే మాత్రం నిండా పద్దెనిమిదేళ్ళు లేని తను ఒంటరిగా విశాఖ వెళ్ళి ఎక్కడని ఉంటుంది? మధుమతి యింటికే సరాసరి వెళ్ళి తిష్ఠ వేస్తే ఏం బాగుంటుంది?

మధుమతిని కళ్ళారా చూసి తరించే భాగ్యం ఎటువంటి లేదు. కనుక కనీసం ఉత్తరాల ద్వారానైనా పరిచయం చేసుకుందామని భావించి మధుమతి యిటీవల వ్రాసిన ఒక నవలను మెచ్చుకుంటూ పది పేజీల ఉత్తరం వ్రాసి పోస్టులో వేసిన దగ్గరనుండీ దానికి జవాబు ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూడసాగింది. ఆ నిరీక్షణ కోపదిహేను రోజులకన్నా ఎక్కువ వెయ్యక ముందే మరో ఉత్తరం వ్రాసింది. రెండవ ఉత్తరానికి వారం రోజులకన్నా ఎక్కువ ఓపిక మిగల్లేకపోయింది రేఖ. అందువల్ల వెంటనే మరో ఉత్తరం వ్రాసింది. ఆమె మూడవ ఉత్తరాన్ని పోస్టుచేసిన వారం రోజులకల్లా మధుమతినుండి జవాబు వచ్చింది.

మధుమతి వ్రాసింది కేవలం ఇన్‌లాండ్ కవరు మాత్రమే! అందులో ఉన్నవి కూడా ఏడెనిమిది వాక్యాలు. కాని అదే మహా భాగ్యంగా భావించి మురిసిపోయింది రేఖ. ఆమె వ్రాసిన మూడు ఉత్తరాలూ అందినవనీ తీరిక లేక జవాబు వెంటనే యివ్వలేకపోయాననీ, నవలను గురించి ఆమె అభిప్రాయాలు చదివి సంతోషించాననీ, ఆమె వంటి పాఠకుల ఆదరాభిమానాలను చూసినప్పుడల్లా కనీసం వారికోసమైనా మరి కొన్ని మంచి రచనలు చెయ్యాలన్న కోరిక తనకు కలుగుతుందనీ వ్రాసింది మధుమతి.

ఆ ఉత్తరాన్ని కనీసం వందసార్లన్నా చదువుకుంది రేఖ. వెంటనే ఆమెకు జవాబు కూడా వ్రాసింది. తరువాత మధుమతి వ్రాసిన ఉత్తరాన్ని తన స్నేహితురాళ్ళందరికీ చూపించింది. కొందరితో 'మధుమతి నా ఫ్రెండు' అని కూడా చెప్పింది.

అలా ప్రారంభమయిన వారి ఉత్తరాల పరిచయం నెల నెలకీ అభివృద్ధి అవసాగింది. ఏడాది తిరిగివచ్చేసరికి రేఖ మధుమతికి దాదాపు ఏభై ఉత్తరాలు వ్రాయటం వాటికి ఆమెనుండి ఏడెనిమిదిసార్లు జవాబులు రావటం జరిగింది.

ఇటీవల వరుసగా తాను వ్రాసిన నాలుగు ఉత్తరాలకు జవాబు యింతవరకు రానేలేదని చింతిస్తున్న రేఖకు ఆ సాయంత్రం 'మధుమతి దగ్గరనుండి లెటర్ వచ్చింది' అని అమ్మ చెప్పేసరికి అందుకే అంత సంతోషం కలిగింది.

రేఖ గబ గబ ఉత్తరం చించి చదివింది. చాలా చిన్న ఉత్తరం అది.

'డియర్ రేఖా!

నీ కొక సంతోషకరమైన వార్తను తెలియజేయనున్నాను. మా వారికి హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫరయింది. వచ్చే యిరవయ్యో తారీకుకల్లా ఆయన ఆఫీసులో జాయినవాలి. అందుకే యిల్లు వెతకమని ఒక ఫ్రెండుకు వ్రాసేరు. మేము పందొమ్మిదవ తారీకుకల్లా హైదరాబాద్‌లో ఉంటాము. అక్కడకు వచ్చేక మా అడ్రెసు తెలుపుతాము.

ఇట్లు,
మధుమతి.'

ఆ ఉత్తరం చూసేక రేఖ ఆనందానికి పట్టపగ్గాలు లేవు. 'అమ్మా! అమ్మా! మధుమతి వచ్చేస్తోందే! మధుమతి వచ్చేస్తోందే' అంటూ యిల్లంతా గంతులు వేసింది.

'మధుమతి వచ్చెయ్యట మేమిటే? ఎక్కడికి వస్తుంది? ఎప్పుడు వస్తుంది?'

ఎక్కడికేమిటే? హైదరాబాద్‌కే వస్తోంది. వాళ్ళాయనకు యిక్కడకు ట్రాన్స్‌ఫరయిందిట. ఇరవయ్యో తారీకుకల్లా వాళ్ళు హైదరాబాద్‌లో ఉంటారట.'

'ఇంకేం? ఇంక చదువూ సంధ్యామాని పొద్దస్తమానం ఆ మధుమతి యింటోనే కూర్చో' అంది తల్లి నవ్వుతూ.

'అమ్మో, నాకు కూర్చోవాలనుకున్నా ఆమె కూర్చోనివ్వదమ్మా. నాతో కబుర్లు కబుర్లుచెప్తూ టైము వేస్టు చేస్తుందా? ఆ సమయంలో ఒక కథ వ్రాసేసుకుంటే ఎంత మంచిది! లక్షలాది పాఠకులను మెప్పించవచ్చును! నా ఒక్కదానికోసం అంతమంది ఉత్సాహాన్ని త్యాగం చెయ్యనిస్తానా?'

'ఏమిటే నీ పిచ్చివాగుడు. పోయి చదువుకో. త్యాగాలూ పాడూ ఏమిటా మాటలు? బొత్తిగా లక్షణంగా క్లాసు పుస్తకాలు చదువుకోవలసిన రోజుల్లో అడ్డమైన చెత్తా చదివి లేనిపోని వ్యాపకాలు కలిపించుకుంటున్నావు' అంది విసుగు నటిస్తూ తల్లి.

'పోవే. నువ్వెప్పుడూ అంతే.' అంటూ మధుమతి హైదరాబాద్ వస్తోందన్న వార్తను చుట్టుపక్కల వాళ్ళందరికీ చెప్పటానికి బయటకు పరిగెత్తింది రేఖ.

పందొమ్మిదవ తారీకుకి యింకా ఐదు రోజుల వ్యవధి మాత్రమే ఉంది. ఆ ఐదు రోజులూ రేఖ పొందిన ఆర్భాటం అంతా

రంగుల కల

యింతా కాదు. ఎప్పుడు పంథొమ్మిదవ తారీకు వస్తుందా ఎప్పుడు మధుమతి హైదరాబాద్‌లో అడుగుపెడుతుందా అని ఒకటే తహతహ. మధుమతి రాకతో హైదరాబాద్ నగరానికే ఒక కొత్త అందం వస్తుందని భావించసాగింది రేఖ. అంత గొప్ప రచయిత్రి ఉండే ఊళ్లో ఉండటానికి తను ఎంత అదృష్టవంతురాలో అని కూడా అనుకుంది.

మధుమతి తనకి దగ్గిర కాబోతుందన్న వార్త తెలిసిన దగ్గరనుండి ఆమె ఎలా ఉంటుందో, ఆమె కుటుంబ జీవితం ఎలా ఉంటుందో అన్న ఆలోచనలు రేఖలో మొదలైనయ్. అంతకుముందు మధుమతిని గురించి రచయిత్రిగా తప్ప స్త్రీగా ఎన్నడూ ఆలోచించలేదు. కాని ఆమె తనకు సన్నిహితురాలు కాబోతున్న విషయం తెలిసేక తోటి స్త్రీగా ఆమె తనమీద ఎలాంటి ముద్ర వేస్తుందోనన్న ఆలోచనకూడా రేఖలో తలెత్తింది.

మధుమతి రూపురేఖలను గురించి స్పష్టమైన అభిప్రాయాలేవీ ఏర్పడకపోయినా ఆమె తప్పకుండా అందగత్తె అయి ఉంటుందన్న నమ్మకం రేఖకుంది. మధుమతిని తలచుకున్నప్పుడల్లా ఒక తేజోవంతమైన రూపు ఆమె కళ్ళముందు కదిలేది. తెల్లని దుస్తులు ధరించి చిరునవ్వులు చిందించే ఒక అద్భుతమైన సౌందర్యరాశిని ఆమె ఊహించుకునేది.

ఆ తేజోమూర్తిని, ఆ సౌందర్యరాశిని ఎప్పుడు చూస్తానా అని తహతహలాడుతూండగానే పంథొమ్మిదవ తారీకుకూడా గడచిపోయింది. ఇరవయ్యో తారీకు ఉదయం నిద్రలేవగానే రేఖకు వచ్చిన మొదటి ఆలోచన 'నిన్న రాత్రికల్లా మధుమతి హైదరాబాద్ వచ్చి ఉంటుంది' అని.

ఆమె హైదరాబాద్ వచ్చింది. కాని యేం లాభం! ఈ క్షణంలో వెళ్ళి ఆమెను చూడలేదుకదా? అబ్బ! పెద్ద పెద్ద నగరాల్లో ఉండే ఎన్ని యిబ్బందులో! ఎవరేమూలం ఉన్నదీ తెలియదుగదా. అదే పల్లెటూరు అయినట్లయితే యీ పాటికి పరుగెత్తుకువెళ్ళి మధుమతి యింట్లో వాలేదికదూ?

ఇలా పిచ్చిపిచ్చిగా ఆలోచించుకుంటూండ…

(36వ పేజీ చూడండి)

డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

వి. సత్యనారాయణమూర్తి, అనవర్తి.

నా వయస్సు 22 సం॥లు. గత ఆరు నెలలుగా కడుపునెప్పి వస్తున్నది. మొదట గుండెనెప్పిలాగా వున్నది. ఎడమవైపు గజ్జలలో నొక్కితే నెప్పిగా వుంటుంది. ఆ చోటే లోపల వుండగా వున్నట్లు అనిపిస్తుంది. ఎన్నో మందులు వాడాను. ఫలితం లేదు.

* ఈ లక్షణాలు, 'హెర్నియా' ను సూచిస్తున్నాయి.

హెర్నియాలో ప్రేవులు—వాటికి సంబంధించి ఇతర భాగములు కడుపులోని పై గోడలగుండా గజ్జలపైకి జారతయి. ఇలా జరిగినప్పుడు నరాలు లాగటంవల్ల గుండె నెప్పిలాగా అనిపిస్తుంది. మీరు శస్త్ర వైద్యులచేత పరీక్ష చేయించండి, వారు సరియయిన రోగ నిర్ధారణ చెయ్యగలరు.

ఎల్. లక్ష్మిఛాయ, తెనాలి.

నాకు కఫం వస్తోంది. ఎక్కువగా కష్టపడి వుమ్మి వేయాల్సి వస్తోంది.

* కఫం చాలా రోజులుగ వుండటం పరీక్షించతగిన రోగం. వూపిరితిత్తులలో కొన్ని మార్పులు —క్రానిక్ బ్రాంకైటిస్, బ్రాంకి యెక్టేసిస్, మున్నగునవి వున్నప్పుడు కఫం రావచ్చును. అరుదుగా, రౌండ్ వర్మ్స్, ఈసనోఫీలియాలవల్లకూడా కఫం వస్తుంది. కఫంతోపాటు జ్వరము, ఆకలి లేమి, శరీరం క్షీణతగూడా వున్నప్పుడు 'ఎక్స్‌రే' తీయించుకోవాలి. ఈ లక్షణాలు 'టిబి' రోగాన్ని సూచించవచ్చును.

మీరు కఫము పరీక్ష, 'ఎక్స్ రే' తీయించుకోండి; నెత్తురు పరీక్షగూడా అవసరం. ఫలితాలనుబట్టి వైద్యం నిర్ణయించాలి.

పి. ఇల్లనరెడ్డి, వాల్తేరు

చాలా రోజులనుంచీ బొడ్డుదగ్గర పొడుస్తున్నది. కడుపులో నొప్పి లేదు. యెన్నో మందులు వాడాను.

* మీరు మల పరీక్ష, మూత్ర పరీక్ష చేయించుకోవాలి. మలములో నులిపురుగులు వున్నప్పుడు సాధారణంగా ఇలా రావచ్చును. అరుదుగా ఇలా రావటం, బొడ్డుదగ్గర నుంచి లివరుకూ, మూత్రకోశం (బ్లాడరు)కూ పుట్టకముందు వుండే రక్త నాళములు సరిగా మూతపడక అందులో కొన్ని పదార్థములు చేరి ఇలా జరగవచ్చును. మరీ అరుదుగా చిన్న ప్రేవులలో 'మెక్కెల్స్ డైవర్టికులమ్' వుండటంవల్ల ఇలా రావచ్చును.

పరీక్షలు చేయించుకొన్న తర్వాత రోగాన్నిబట్టి మీకు వైద్యం చేయాలి.

కె. తిరుమలరావు, గుంటూరు

మా అబ్బాయికి 1 సం. నిండుతోంది. మట్టి తింటున్నాడు. తరచూ మందం అజీర్తి వుంటోంది.

* పిల్లలు మట్టి, ఇతర అసాధారణమైన పదార్థములను తినటాన్ని 'పైకా' అంటారు. ఆహారంలో ఇనుప ధాతువు లోపించినప్పుడు, ఆహార విషయంలో అసంతృప్తి ఏర్పడినప్పుడు, తల్లిదండ్రుల వద్ద నుంచి వేర్పాటు మున్నగునవి పిల్లలు ఇలా చేయటానికి కొన్ని కారణాలు.

నియోఫెర్రం డ్రాప్స్ తడవకి 4 డ్రాప్స్ చొప్పున మూడుసార్లు, ఆకుకూరలు ఎక్కువ తడవలుగా కొద్దికొద్దిగా ఆహారము ఇవ్వడం, నమలటానికి వీలు కలిగేవిగా వుండేవి — ఇస్తే సంతృప్తి కలుగుతుంది.

మట్టి తినటంవల్ల కడుపులో క్రిములు చేరే అవకాశము వున్నది. మలపరీక్ష చేయించి క్రిములువుంటే మందు ఇప్పించండి.

ఎస్. ఎమ్. నాయుడు, నెల్లూరు

మల విసర్జన సరిగాలేక కణతల దగ్గర నెప్పిగా వుంటుంది. మలములో సన్నని నులిపురుగులు వున్నవి.

* ఇలాంటి పురుగులను థ్రెడ్‌వర్మ్స్ అంటారు. ఇవి వున్నప్పుడు, ఆహారం సరిగా తీసుకోక పోవటం, మందకొడితనం; కడుపునెప్పి, ఆసన ద్వారమున దురద ఎక్కువగా కనబడే లక్షణాలు.

వీటికి 'పైపరజిన్ సిట్రేట్' అనేమందు రోజుకి రెండు చెంచాల చొప్పున ఏడు రోజులపాటు వాడి, ఎనిమిదవ రోజు విరేచనాలకి మందు వేసుకోవాలి.

కుటుంబంలోని అందరూ ఒకేసారి ఈ మందు తీసుకోవాలి. ఈ క్రిములు తిరిగి రాకుండా, గోళ్ళ కత్తిరించు కోవటం, మల విసర్జన సమయంలో పాదరక్షలు ధరించటం ఆహార పదార్థములను కడిగి బాగా వుడికించి తీసుకోవటం ముఖ్యం.

యం. క్రిష్ణమూర్తి, పులివెందుల

మా అమ్మవయస్సు 60 సం. లు. ఆమె ఎడమకన్ను నెప్పితో బాధపడుతున్నది. ఇదివరకు ఒకరు వైద్యం చేయగా దాదాపు 16 సం. నెప్పిలేదు. ఆ కంటిలో కంటి పాపపై తెల్లగా సన్నని పొర వస్తున్నది — దగ్గరలో వున్నవారికికూడా గుర్తించటం కష్టంగా వున్నది.

* ఈ లక్షణాలు 'గ్లాకోమా' అనే రోగాన్ని తెలుపుతున్నాయి. కంటి లోపల వున్న ద్రవపీడనము ఎక్కువ అయినప్పుడు ఈ రోగం వస్తుంది. దీనికి కొంతవరకూ మందుల ద్వారానూ, శాస్త్రీయంగా శస్త్ర చికిత్స ద్వారానూ వైద్యం చేయించవచ్చును. కంటిచూపు కనబడక పోవటానికి, కాటరాక్ట్ కారణమయి వుండవచ్చును. ఆపరేషన్ చేసే ముందు ఈ కాటరాక్ట్ ముదిరినదా లేదా అని నిర్ణయిస్తారు. ముదిరిన తర్వాత ఆపరేషన్ చేయిస్తే మంచిది. ●



బావులదగ్గర, కొళాయిలదగ్గర మనం ఏం చేస్తాం ? కాళ్లూ చేతులు కడుక్కుని, పుక్కిలించి ఉమ్మేసి, తాగినన్ని నీళ్లు తాగి మిగిలినవి పారబోస్తాం. అదే గుళ్లో తీర్థం పూజారి ఉద్ధరిణితో బంగారంలాపోస్తే కళ్లకద్దుకుని ఆపైన లోపలకి పుచ్చుకుని, ఆ తడి చెయ్యి నెత్తికి రాచుకుంటాం. భక్తి లోపించినచోట తీర్థం, శంఖంలో పోసిన నీరవుతుంది.

ఒక పాత యూనివర్సిటీలో, ఇంజినీరింగ్‌లో రిసెర్చి స్కాలర్స్ కొత్తగా పి.హెచ్.డి. లకి థీసిస్‌లు సబ్మిట్ చెయ్యటం మొదలుపెట్టారు.

అంతవరకు ఇంజినీర్లకి ఉద్యోగాలు అడక్కుండా వస్తూ ఉండేవి. ఫైనలియర్ లోనే, చదువు పూర్తికాకుండానే పెద్ద కంపెనీలవాళ్లు, నేవీవాళ్లు, రకరకాలవాళ్లు గద్దల్లా తన్నుకు పోయేవారు. అబ్బాయికి డిగ్రీవస్తే ధర పెరుగుతుందని రాకముందే పిల్లనివ్వాలని ఆడపిల్లల తండ్రులు హడావిడి పడుతూ ఉండేవారు. మేనమావలు సంబంధం పైకి పోనివ్వకుండా కాపలా కాస్తూ ఉండేవారు. అవి ఆడపిల్లలు ఇంజనీర్లని తప్ప పెళ్లాడనంటున్న బంగారపు రోజులు. ఆ రోజుల్లో అమెరికాల్లో స్కాలర్‌షిప్స్ రావటం సులభంగా ఉండేది. ప్రభుత్వం స్వంత ఖర్చుతో విదేశాల్లో చదువుకోనిచ్చేది. ఆ రోజుల్లో గుంటూరునించి థామస్ బి. యి. చదవటానికి అమెరికా వెళ్లిపోయాడు.

రోజు లొకరీతిన ఉండవుకదా ! ఇంతలో వియత్నాం యుద్ధం వచ్చింది. అమెరికా తన డబ్బంతా అందులో ఖర్చుపెట్టడం మొదలు పెట్టింది. దాంతో ఇండియన్స్‌కి అమెరికాలో స్కాలర్‌షిప్పులు రావటం మానేసాయి. అందుకని కొంతమంది పి.హెచ్.డి లు చెయ్యాలన్న ఉబలాటంతో ఇండియాలో పేరున్న కొన్ని పాత పెద్ద యూనివర్సిటీల్లో జేరారు. చేరిన కొద్దిరోజులకది తమాషా కాదని గుర్తించారు. డిస్కస్ చేద్దామంటే గైడుకి సబ్జెక్టు రాదు, ఎక్స్‌పరిమెంట్లు చేద్దామంటే పరికరాలులేవు. అందుచేత విఫ్నాయాస సంత్రస్తులై మధ్యలో రిసెర్చి వదులుకుని ఉద్యోగాల్లో జేరిపోయారు. అయితే మధ్యలో కొన్నాళ్లు రిసెర్చి వెలగబెట్టడంచేత క్లాస్‌మేట్స్‌కి సర్వీస్‌లో జూనియర్స్ అయిపోయారు.

ఈలోగా ఎమ్. ఇ. చేసినా ఉద్యోగాలు రావటం మానేసాయి. బి.యి. లు రోడ్డు పట్టారు. పత్రికల్లో కార్టూన్లు రావటం మొదలుపెట్టాయి. మేనమావలు అబ్బాయి కుద్యోగం దొరకనీ అంటూ దాటవేస్తున్నారు. అమ్మాయిలు ఇంజినీర్ల సంబంధం మా ఔత్తితె ను య్యోగొయ్యో చూసుకుంటా మంటున్నారు, ధైర్యవంతులైనఅమ్మాయిలు 'చేసుకోము' అని ఇంట్లోఉన్న కుండలు బద్దలుకొట్టి మరీ చెప్తున్నారు.

ఇల్లాంటి అరాజక పరిస్థితుల్లో, రిసెర్చి స్కాలర్స్ పద్మవ్యూహంలో చిక్కుకుని, గతిలేక ఏదో విధంగా రిసెర్చినో కొలిక్కితెచ్చి థీసిస్సులు సబ్మిట్ చేసారు. వీళ్లిల్లా చేస్తారనటానికి రెండేళ్ల ముందర నరసింహారావు రిసెర్చికి చేరాడు.

మొదటి బాచీవాళ్లు థీసిస్ సబ్మిట్ చెయ్యగానే ఆ యూనివర్సిటీకి వాటినేం చెయ్యాలో తెలియక ఏం చెయ్యమని ప్రొఫెసర్ల నడిగింది. వాళ్లు మాకు వాట్లో ఏముందో తెలుసుకనకా వాటినేం చెయ్యాలో తెలియడానికి అని మనసులో అనుకున్నారు. అందులో ఒక వర్గంవారు తమ స్నేహితులని, చుట్టాలని ఎగ్జామినర్స్‌గా సూచించారు. రెండో వర్గంవాళ్లు ఆ ఫీల్డ్సులో పనిచేసిఉన్న ఇండియన్ ప్రొఫెసర్లను పరీక్షకులుగా సూచించారు.

మొదటి వర్గంవారు నెల తిరక్కుండా, ఆ థీసిస్ వర్క్‌ని సూపర్‌వైజ్ చేసిన ప్రొఫెసర్ ఇంద్రుడు చంద్రుడు అని పొగిడి అల్లాంటి వాడికింద పన్చేసిన విద్యార్థి సబ్మిట్ చేసిన థీసిస్‌లో తప్పులుండవని,

అందుకని అది చూడక్కర్లేదని డిగ్రీ ఇవ్వచ్చునని చూడకుండా రిపోర్టులు వ్రాసి పంపించారు.

రెండో వర్గం పరీక్షకులు 'ఈ విషయంలో తుదిమాట అంతకు పూర్వమే మేము చెప్పాము. ఇందులో కొత్తగా చెప్ప దగ్గ విషయం ఏముంది? ఏమీలేదు' కనక సదరు కాండిడేట్ చెప్పలేదు. పైగా ఆరోపేజీలో అల్పాకిచ్చిన కొమ్ము పొడుగు సరిగ్గాలేదు. ఇల్లాంటి తప్పులు ఈ రిపోర్టుకి ఎటాచ్ చేసిన వందపేజీల అపెండిక్స్‌లో చూపబడ్డాయి. చివరిమాటగా, ఆ కుంపట్ల రోజుల్లో మేము చేసిన రిసెర్చి క్వాలిటీ కూడా ఈ పుష్ బటన్ రోజుల్లో ఉన్నట్టులేదు. కనక ఇతగాడికి డిగ్రీ అనవసరం' అన్న ధోరణిలో తమ రిపోర్టులు పంపారు.

అయితే రెండు వర్గాలవారు కూడా 'ఈ ఎక్స్‌పరిమెంట్‌లో ఈలోపం ఉంది ఈ తర్కం అద్భుతంగా ఉంది. ఈ విషయాన్ని కూడా స్టడీచేసి ఉంటే బాగుండేది' లాంటి సద్విమర్శ చెయ్యక పోడంతో ఆ యూనివర్సిటీ అధికారులు, ఆపైన థీసిస్‌లను విదేశీ నిపుణులకి పంపా లన్న నిర్ణయానికి వచ్చారు.


ప్రపంచంలో ప్రతి నిర్ణయం లాగానే ఇది మొదట్లో ఒక లక్ష్యసాధకి చేసుకున్న నిర్ణయం. అది మంచి క్వాలిటీ థీసిస్సులు మాత్రమే డిగ్రీలు పొందగలగాలన్న సదుద్దేశమే కారణం. అయితే కాలక్రమేణ వర్ణవ్యవస్థలాగా మూఢాచారమై పోయి ఎగ్జామినర్ అయితేచాలు నిపుణుడ వక్కర లేదు ఇండియన్ నిపుణుడైనా పనికిరాడు అన్న విపరీతార్థానికి దారితీసింది. మామూలుగా మహాత్ము లుద్భవిస్తేగాని మూఢాచారాలు పోవు. ఆ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్, మహాత్ముడుకాడు! అందుకని పరిస్థితులు మారలేదు అల్లాంటి గడ్డురోజుల్లో ఏడేళ్లయ్యేసరికి నరసింహారావు థీసిస్ సబ్మిట్‌చేసి మరో రెండేళ్లకి డిగ్రీ కాయితం చేతికి తెచ్చుకుని, దాని సహాయంతో మరో యూనివర్సిటీలో లెక్చెరర్ ఉద్యోగం సంపాదించాడు.

ఆరూల్ పెట్టిన ఏడేళ్ళకి విదేశాలకి వెళ్లిన వాళ్లు, పి. హెచ్. డి చేసి అక్కడ రెండుమూడు సంవత్సరాలు పనిచేసిన థామస్‌లాంటి వారు, ఇండియాకి అసిస్టెంటు ప్రొఫెసర్లగా, రీడర్లగా తిరిగొచ్చారు. అలాంటి వారిలో శక్తిలేనివాళ్లకూడా లేకపోలేదు. కాని థామస్ మంచిపేరు ప్రతిష్ఠ లార్జించుకుని, దేశానికి చేతనైన సేవచెయ్యాలన్న మూర్ఖత్వంతోతిరిగొచ్చాడు. ఇండియాలోనే, థిసిస్‌లు సబ్మిట్‌చేసి విదేశీ పరీక్షకుల చేత భేష్ అనిపించుకున్న నరసింహారావు లాంటివారు లెక్చెరర్లుగా దేశం నిండా ఉన్నారు. అంటే దేశంలో ఎగ్జామినర్స్‌గా ఉండతగ్గ జనం చాలా మంది తయారయ్యారు. కాని సదరు యూనివర్సిటీ వారు వాళ్ల రూల్స్ మార్చుకో లేదు.

నరసింహారావు ఆరేళ్లు ఆ ఉద్యోగంలో పాతుకు పోయాడు. థామస్ మూడేళ్లు చూసి విసుగొచ్చి కెనడాకి అసోసియేటు ప్రొఫెసర్‌గా వెళ్లిపోయాడు. అతని సలహా వినక పోడంతో నరసింహారావు పాతుకుపోయాడు. ఇందులో కూడా తన్ని ఏల్నాటి శని పీడిస్తోందని గుర్తించి ఏడోఏట అమెరికన్ యూనివర్సిటీల కప్లైచేసి అసోసియేటు ప్రొఫెసర్ ఉద్యోగం సంపాదించాడు. అమెరికాలో ఉద్యోగం రాగానే హడావిడి పడి ఆ యూనివర్సిటీ వాళ్లు అతన్ని రీడర్‌గా ప్రొమోట్ చేసారు. అయినా లెక్కపెట్టకుండా పెద్దల మాట పెడచెవిని పెట్టి స్టేట్స్‌కి వెళ్లి పోయాడు నరసింహారావు.

ఇల్లా నరసింహారావు, థామస్ అనే రెండు బ్రెయిన్లు అమెరికాకి డ్రెయిన్ అయిపోయాయి. ఆ మరుసటేడు మనం కథ చెప్పుకుంటున్న పేరున్న పాత యూనివర్సిటీలో నారాయణన్ అనే బడుద్ధాయి, 'నే తాళజాల, నాడిగ్రీ ఏది?' అంటూ ఆరేళ్లకే హడావిడి పడిపోయి థీసిస్ సబ్మిట్ చేసేసాడు. అతను పరిశోధించిన శాఖ, నరసింహారావ్, థామస్‌లు పరిశోధిస్తున్న శాఖలు ఒకటే కనుక, అతని గైడు వారిద్దరిని పరీక్షకులుగా ఆ యూనివర్సిటీ వారికి సూచించాడు.

థామస్, డిగ్రీలు అమెరికన్‌వి. పేరు అమెరికన్‌ది, ఉద్యోగం అమెరికన్‌ది కనుక ఆలోచించకుండా అతన్ని ఎగ్జామినర్‌గా ఆయూనివర్సిటి వాళ్లు ఒప్పుకున్నారు. కాని నరసింహారావు విషయంలో టట్ వీల్లేదన్నారు. అందుకని స్టేట్స్‌లో అతను పని చేస్తున్న యూనివర్సిటీలోనే అతని పై ప్రొఫెసర్‌కి పంపించారు, నారాయణన్ థిసిస్ నరసింహరావ్‌కే తెలియగా లేనిది అతని పై ప్రొఫెసర్‌కి తెలియదా ఆ థీసిస్‌లో ఏముందో అన్న ధైర్యంతో. అయితే ఆ



'భానోదయ వేళ' (ఫోటో : శ్రీ ఎ. వి.వి. నరసింగరావు)

ప్రొఫెసర్ పరిశోధిస్తున్న శాఖ అది కాదు, దానికి సంబంధించినదే అయినా.

థామస్ ఆ థీసిస్‌ని శ్రద్ధతో చదివి అందులో బాగోగులను ఎత్తి చూపుతూ నారాయణన్‌కి డిగ్రీ ఇవ్వాలని, అతని కిష్టం ఉంటే అతన్ని తను పోస్ట్ డాక్టరల్ ఫెలోగా తీసుకుంటానని వ్రాసాడు.

నరసింహారావు పన్చేస్తున్న యూనివర్సిటీలో ప్రొఫెసర్ 'ఇదేమిటి ఇది నా ఫీల్డ్ కాదే! ఇది నీఫీల్డే కదా! నీకు కాకుండా థీసిస్ నాకు పంపించారే' అని ఆశ్చర్య పోయి ఆప్పైన నరసింహారావ్‌తో 'నీ కిండియాలో పరిస్థితులు, స్టాండర్డ్సు, అన్నీ బాగా తెలుసు కదా నువ్వు చదివి చెప్పు' అని అతని సలహా కోరాడు. నర

శంఖంలో పోసిన నీరు కథ

సింహారావ్ ఆ థీసిస్ చదివి ఇండియన్ పరిస్థితుల్లో ఎంత పని చెయ్యటానికి వీలవుతుందో గుర్తించుకుని, అంతకంటే ఎక్కువే ఆథీసిస్‌లో ఉందన్న విషయం గుర్తించి ఆమాటే చెప్పాడు ప్రొఫెసర్‌తో.

ఆయన 'నారాయణ థీసిస్‌ని ఈవిధంగా పరీక్షించాను. పరిశోధనాంశంను ఎన్నుకోడంలో అతనికే విధమైన సంబంధం ఉండి ఉండదని, అది కేవలం అతని గైడు నిర్దేశించినదే అయి ఉంటుంది కనుక పరిశోధనాంశం రిలవెంటా కాదా అన్న విషయం వదిలేసి ఆ అంశం స్వీకరించిన విద్యార్థి, అక్కడున్న పరిస్థితుల్లో ఏ క్వాలిటీ పని ఎంత చెయ్యగలడు? అన్న ప్రశ్న వేసుకున్నాను. ఆ పరిస్థితుల్లో నేను నారాయణన్ కంటే అధికంగా చెయ్యగలనని అనుకోను. అందుకే అతనికి డిగ్రీ ఇవ్వాలని గట్టిగా వ్రాస్తున్నాను.

పోతే ఆథీసిస్ మా యూనివర్సిటీలో పర్మిట్ చేసే థీసిస్‌ల స్థాయిలో ఉందా? అని ప్రశ్నించారు. ఎందు కుండాలి? మా యూనివర్సిటీ మేము కల్పించే అవకాశాలు మీరు మీ యూనివర్సిటీలో కల్పిస్తున్నారా? కాని తమాషా ఏమిటంటే నారాయణన్ థీసిస్‌కి మా యూనివర్సిటిలో ఎగిరి గంతేసి, పి. హెచ్. డి ఇస్తాం. ఇది కేవలం నా అభిప్రాయం మాత్రమే కాదు. ఈశాఖలో పేరు ప్రఖ్యాతులున్న నిపుణుడు ప్రొఫెసర్ నరసింహారావు కూడా అదే మాట అన్నాడు. ఈ రిపోర్టు తయారు చెయ్యడంలో, థీసిస్‌ని పరీక్షించడంలో అతని సహాయం నేను తీసుకున్నాను' అంటూ సుదీర్ఘమైన రిపోర్టు పంపాడు.

ఆవిధంగా నరసింహారావు అభిప్రాయాన్ని ఆ పేరున్న పాత యూనివర్సిటీవాళ్లు కళ్ల కద్దుకుని స్వీకరించారు. అదే శంఖంలో పోసిన నీరుకు పట్టే గౌరవం. ఆ నరసింహారావే ఇండియన్ కనుక నిపుణుడు కాదనుకుంది ఆ యూనివర్సిటీ. అయితే అమెరికన్ ప్రొఫెసర్ నిపుణుడన్నాడు కనుక నిపుణుడుగా ఒప్పుకుని ఆ తరువాత థీసిస్ అతనికి పంపింది.

థామస్‌గాని, నరసింహారావుకాని భారత దేశంలో ఉండిఉంటే వాళ్లకీ గౌరవం కలిగేది కాదు. అమెరికా అనే శంఖంలో ఉన్న వారికి అంతా గౌరవమే. ఆ నీరు మళ్లీ ఇండియావస్తే కొద్ది రోజుల్లో మహిమను పోగొట్టుకుని మైలపడిపోతుంది.

నారాయణన్ థీసిస్‌కి అద్భుతమైన రిపోర్టులు వచ్చిన శుభసందర్భంలో ఆ విశ్వవిద్యాలయం విశ్వప్రయత్నంమీద అతగాడికి అసోసియేట్ లెక్చరర్ ఉద్యోగం ఇచ్చింది. అమెరికా వెళ్తే ఇండియా తిరిగి రావటానికి వీలవదని ఇండియాలో అసోసియేటు లెక్చరర్ ఉద్యోగం అమెరికాలో పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ కంటే గొప్పదని అయినవాళ్లు నూరిపొయ్యగా నారాయణన్, థామస్ చేసిన ఆఫర్‌ని వదులుకున్నాడు. అది వేరే కథ.

(పైవారం : పులిచర్మం కప్పుకొన్నగాడిద కథ)



ఒక వారం విపరీతం పాఠకుడు

భర్తపోరు భరించలేక...

ఏలూరు గ్రామంలో 35 ఏళ్ళ మునిబాలన్ అనే ఆయన భార్య 30 ఏళ్ళ కళ్యాణి తన భర్తతోటి కలహాలను, పోట్లాటలను, మనోవ్యథలను భరించలేక గిన్నెడు కాఫీలో విషం కలిపి, తన అయిదుగురు పిల్లలకూ (10 వ తేదీన) యిచ్చి తానూ త్రాగిందట. ఫలితంగా ఆరుగురూ చనిపోయారట. మెల్పట్టంబాక్కంలో పావాడై అనే ఆయన భార్య శకుంతల కుటుంబ కలహాలకు ఎదురు నిలబడే ధైర్యం, ఓర్పులేక కాఫీలో విషం కలిపి, తన ఏడాది పిల్లకు పట్టించి చంపి, తాను త్రాగి చనిపోయిందట.

పసిగుడ్డుని ఎత్తికెళ్లిన కోతి!

1954 సంవత్సరంలో కె. సత్యనారాయణ రావు అనే ఆయన తల్లి తాను గర్భవతి అన్న విషయం తెలియకుండానే కన్నదట. ఆవిడమూత్ర విసర్జనకు వెళ్లేసరికి ప్రసవం అయిపోయిందట. ఆ సమయంలో ఎవరూ అక్కడ లేనందున వో కోతి ఆ పసిగుడ్డును ఎత్తుకుపోయి చెటు మీద పెట్టుక్కూర్చుంటే సత్యనారాయణరావు, తదితరులు చేరి బ్రహ్మ ప్రయత్నంమీద ఆ కోతి దగ్గర్నుంచి పసిగుడ్డును తీసుకోగలిగారట. ఈ విషయం నెం 10, రెండవ భారతియార్‌స్ట్రీట్, నంగనల్లూరు మద్రాసునుంచి కె. సత్యనారాయణ రావు వ్రాశారు. కాద్సార్! అంతేగాక జెనీవాలో కనబోయేవరకూ కడుపు అని తెలియని స్త్రీ ఉదంతం 27—7—73 వారపత్రికలో రాసి, "ప్రపంచంలోనే మొట్ట మొదటి స్త్రీ" అని అనడాన్ని ఉపసంహరించుకోవాలని కూడా ఆయన అన్నారు— యా వెరై రైట్‌సార్!!

కాలేజీల్లో సెక్సుపాఠాలు!

కాలేజీలలో మిగతా పాఠాల్లాగనే. సెక్సు పాఠాలు కూడా బోధించడం చాలా ఆరోగ్యమయిన పనని బెంగళూరు విశ్వ విద్యాలయం వైస్ ప్రిన్సిపాలు నరసింహయ్య అన్నారట. తాను నాలుగేళ్ళ క్రితం నేషనల్ కాలేజి ప్రిన్సిపాలుగా వున్నప్పుడు బియ్యే బి. ఎస్సి తరగతులలో సెక్సుకు సంబంధించిన పాఠాలు ప్రారంభించగా విద్యార్థులు విద్యార్థులు సంపూర్ణ సహకారోత్సాహాలు చూపించినట్టూ, కాని మనం పెరిగిన వాతావరణాలు వాటి వల్ల కొందరు దీన్ని విపరీతంగా పరిగణించినట్టు ఆయ నన్నారట. బెంగళూరులో సుఖ వ్యాధులు రానానూ ఎక్కువైపోతున్నాయని, వీటిని అరికట్టడానికి వ్యభిచారాన్ని చట్టబద్ధం చేయడం కన్నా మరో మార్గం లేదని బెంగళూరు డాక్టర్లు అభిప్రాయపడ్డారు. 1970—71 సంవత్సరంలో విక్టోరియాకు 11 వేల కేసులు వస్తే, యీ 1971—72లో 13 వేలయ్యాయని, వచ్చే వారంతా కూడా 18 నుంచి 25 ఏళ్ళలోపువారేనని కూడా వారు తెలియజేశారట. తక్కువ ఆదాయం వచ్చే గ్రూపు వారిలో యువకులే ఎక్కువశాతం ఆసుపత్రికి వస్తున్నారట. కనుక సెక్సు పరిజ్ఞానం లేకపోవడం, దానివల్ల వచ్చే రోగాలను గురించి తెలియకపోవడమే కారణమని కూడా వారన్నారట.

జ్యోతిలక్ష్మి రహస్యవివాహం!

తనకోకూతురు వున్నదన్న వార్త శుద్ధ అబద్ధం పొమ్మని నటి జ్యోతిలక్ష్మి అన్నదట. మనసారా ప్రేమించిన వో యువకుణ్ణి తాను రహస్యంగా వివాహం చేసుకున్నట్టు ఆమె చెపుతూ, ఆతని పేరు, తదితర వివరాలు మాత్రం అప్పుడే చెప్పనన్నదట. ఎడతెరిపి లేకుండా షూటింగులకు హాజరవుతూనే వున్నానుకదా! గర్భవతినై పిల్లను కనివుంటే ఎవరికి తెలియకుండానే ఉంటుందా అని కూడా ఆమె అడిగిందట—తస్మాత్!

రోడ్డుప్రమాదాల్లో
రెండున్నరలక్షలమంది మరణం

ప్రపంచం మొత్తంమీద 1971వ సంవత్సరంలో జరిగిన 7.5 మిలియనుల రోడ్డు ప్రమాదాలలో 2,50,000 మంది చనిపోయారట. ఇందులో 45 శాతం యూరపులోను, 28 శాతం ఉత్తర అమెరికాలోను, 27 శాతం మిగిలిన దేశాలలోనూ జరిగాయట.

చిత్తూరులోని ఖైదీ ఒకతను అనుమానాస్పదంగా మరణించాడట. పోస్ట్‌మార్టం పరీక్షలో ఆతని చేతికి కరెంటు షాకు తగిలిన గుర్తులున్నాయట. కనుక పోలీసు స్టేషనులోనే యితన్ని కరెంటు పెట్టి చంపేశారని, యీ విషయానికి సంబంధించిన వివరాలన్నీ సభముందుంచాలని మధ్యప్రదేశ్ చట్టసభ స్పీకరన్నారట.

దారిద్ర్యాన్ని భరించలేక...

బెంగళూరు జాలహల్లిలో 30 ఏళ్ళ జయమ్మ అనే ఆవిడ దారిద్ర్యాన్ని భరించలేక తన 7 ఏళ్ళ కూతురు సంజమ్మను, 4 ఏళ్ళ మునిరత్నమ్మను, 2 ఏళ్ళ చిక్కమునియమ్మను, ఇరవై రోజుల పసికందునూ వరుసగా నూతిలోకి తోసి తానూ దూకేసిందట. ఈ దాబుణాన్ని చూసిన ఒక ముసలావిడ అరుపులకు జనార్ధన్, నారాయణన్ అనే యిద్దరు యువకులు చెంగున నూతిలో గెంతి జయమ్మను, ఏడేళ్ళ సంజమ్మను మాత్రం రక్షించ గలిగారట. పోలీసులు జయమ్మమీద హత్యానేరం, ఆత్మహత్యా ప్రయత్న నేరం మోపారట.

కామాంధుని కిరాతకం

వేలూరుకు చెందిన వో పల్లెటూరులో 22 ఏళ్ళ యశోద అనే ఇద్దరు పిల్లల తల్లి తన పసికందును ఎత్తుకుని గడ్డిమోపుతో సంధ్యవేళ ఇంటికి తిరిగి వెళ్తుండగా 22 ఏళ్ళ సేట్ అనే వో యువకుడు ఆమె నోరు నొక్కి, పక్కనున్న చెరకు తోపులోకి తీసుకువెళ్ళి, బలాత్కరించబోతే ఆమె లొంగలేదట. ఆ కోపంతో అతను ఆమె చేతిలోని పసికందును పిసికి చంపేసి, ఆమెను కూడా చంపేసి, మాంగల్యంతో సహా ఆమెవంటిమీదున్న నగలన్నీ తీసుకుపోయి కమ్మలు తన భార్యకు బహూకరించి, మిగిలినవన్నీ వేలూరులో అమ్మేశాడట.

నక్కలపాలైన పసిపాప

కేరళకు చెందిన బెన్‌హిపాలెం అనే వూళ్ళో ఒకావిడ తన ఎనిమిది నెలల పసిగుడ్డుకు ఇద్దరు చిన్న పిల్లలను కాపలావుంచి, తాను పెత్తనానికి వెళ్ళి తిరిగొచ్చేసరికి ఆ పసిగుడ్డు మాయమయ్యిందట. ఏదో తోకున్న జంతు వెత్తుకెళ్ళిందని ఆ యిద్దరు పిల్లలూ చెప్తే, చుట్టుపక్కలవాళ్ళంతా చేరి నాలుగు మూలలా వెతికారట. ఒక గొందిలో రెండు నక్కలు ఆ పసిగుడ్డును సష్టుగా భోంచేసి మూతులు తుడుచుకు చక్కా పోతుండడం వారు చూశారట.

ఆరుగురుఅమ్మాయిల భయంకరహత్య

పర్భానికు చెందిన మానైత్ అనే గ్రామంలో గత ఎనిమిది నెలల్లో ఆరుగురు ఆడ పిల్లలు భయంకరంగా చంపబడ్డారట. ఈ ఆరుగురూ కూడా ఎనిమిదినుంచి పదకొండేళ్ళ లోపువారేనట. అన్ని హత్యలూ ఒకేమాదిరిగా వున్నా హంతకుడు దొరకనే లేదట. ఈ పద్ధతి హత్యలువల్ల హంతకుడు పిచ్చివాడయ్యుండాలని, అతనిని పట్టుకోడానికి తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతున్నాయని మహారాష్ట్ర చట్ట సభలో వో మంత్రిగా రన్నారట.

ఆకాశవాణి ఉద్యోగి ఆత్మహత్య

తన జీతం 350 రూపాయలలో 330 రూపాయలు పట్టేసుకోడానికి (అప్పుల వారి, కయ్యుండవచ్చు) బాపట్ల కోర్టు ఉత్తర్వు నిచ్చిందని, దానిని ఎదురించి కోర్టుల చుట్టూ తిరిగే స్థోమత తనకు లేదని, ఆ మిగిలిన ఇరవై రూపాయలతో జీవితం గడపడం తన వల్ల కాదని కనుక బ్రతకడం అనవసరమని ఆలోచించి విజయవాడ ఆలిండియా రేడియో స్టేషనులో పని చేస్తున్న ఆర్. వి. సుబ్రహ్మణ్యం అనే ఆయన హైదరాబాదులోని వో హోటల్లో రూము తీసుకుని, ఆత్మహత్య చేసుకున్నాడట. 24వ తేదీ నుంచి రూము తలుపులు తెరవనే లేదని 26వ తేదీ, హోటలువారు పోలీసుకు చెప్తే, వారు తలుపులు విరిచి, శవాన్ని కనుగొన్నారట. ●

సిమీ
బ్యూటీ బులెటిన్
లేక
అందానికి చిట్కాలు

అందాల తార సిమీ అందానికి, ఫాషన్‌కి తగిన చిట్కాలు తెలుపుతుంది. వ్యక్తిగత మయిన ప్రశ్నలకి సమాధానాలు ఇవ్వలేనని తెలుపటానికి ఆమె చింతిస్తోంది! సాధారణంగా అందరికీ ఉపయోగంగా ఉండే ప్రశ్నలనే 'SIMI'S BEAUTY BULLETIN, Post Bag No. 7117, BOMBAY 400014 కి పంపవచ్చు.

ప్ర: నేను మామూలుగా తెల్లగానే వుంటాను. కాని, ఈ మధ్య నా చేతులు, ముఖం నల్లబడుతున్నటు అనుమానంగా వుంది. దీనిని అరికట్టాలంటే ఏం చెయ్యాలి?

జ: మన భారతదేశంలాంటి దేశంలో రోజూ పది గంటలసేపు సూర్యుడు ప్రకాశిస్తూ వుంటాడు. ఈ సందర్భంలో—మీ మిగతా శరీరంకంటే చేతులూ, ముఖం నల్లబడటం సహజం. శరీరమయితే బట్టలతో కప్పబడివుంటుంది. ముఖమూ చేతులూ అలా కాదు. ఎండకి గురికావలసిందే. ఇది అందరికీ జరిగేదే కనుక మీరు ఈ విషయంలో చింతించడం మానెయ్యండి.

ప్ర: నేను తరచుగా తలదువ్వుకుంటూ వుంటాను. కాని, ఏ వొక్కసారీ సరిగా నిలవదు. ఏదో ఒక నూనె వాడమని చెప్పకండి. జిడ్డుగా అంటుకుపోతుంది. మరేదైనా వుపాయం వుంటే సెలవివ్వండి.

జ: నూనె వాడటంవల్లనే వెంట్రుకలు వొద్దికగా వుంటాయి హెయిర్‌క్రీమ్ గాని, హెయిర్ టానిక్ గాని వాడి చూడండి. చాల రకాలయిన హెయిర్ డ్రెస్సింగ్‌లు వున్నాయి. మీకు నచ్చిన విధంగా హెయిర్ డ్రెస్ చేసుకున్నా—మీ సమస్య తీరిపోతుంది.

ప్ర: నేను త్వరలో పెళ్ళి చేసుకోబోతున్నాను. నా శరీరమంతా—ముఖ్యంగా చేతులూ కాళ్ళ నిండా వెంట్రుకలుండి చూడ్డానికి అసహ్యంగా వుంటుంది. పోగొట్టడం ఎలా?

జ: చాలా తేలిక. ఒక జాడీ 'కోల్డ్ వాక్స్' కొనండి. దాన్ని పుయ్యడం ద్వారా మీ వెంట్రుకలు ఎక్కడివక్కడికి వెళ్ళిపోతాయి మీకు అనవసరం అనుకున్న వెంట్రుకలపై ఈ వాక్స్ రాసి దాని మీద ఒక గుడ్డ ముక్కతో వొత్తండి. ఒకే ఒక విసురుతో లాగెయ్యండి. (వెంట్రుకలకి ఎదురు లాగాలి) ఇలా శరీరమంతా చేసినా పరవాలేదు. నాలుగు వారాలదాకా వెంట్రుకలు రావు.

ప్ర: నాకు పదిహేనేళ్ళు మాత్రమే. గడ్డం మీసం వచ్చి పాతికేళ్ళవాడిలా కనిపిస్తాను. గడ్డం తొందరగా రాకుండా వుండటానికి ఏదయినా దారి వుందా ?

జ: ఈ గడ్డం పెరగటం అనేది మనిషి మనిషికీ తేడాగా వుంటుంది. కొందరికి చాలా తొందరగా వచ్చేస్తుంది. నువ్వు ఆ కోవకి చెందినవాడివే. గడ్డం వస్తే అంతా గర్వపడతారు. నీకెందుకు బెంగ ? రెగ్యులర్‌గా షేవ్ చేసుకుంటే నీ గడ్డం నున్నగా మెరుస్తూ వుంటుంది. బయటికి వెళ్ళాలనుకున్నప్పుడు 'ఆఫ్టర్-షేవ్ లోషన్' ఉపయోగించండి. అందరికంటే మీరే ఆకర్షణీయంగా వుంటారు చూడండి...




ప్ర: నేను మహాకాయుడ్ని. బాగా లావుగా వుంటాను ఏనుగు గున్నలా. చిన్నగా అవాలంటే వీలవుతుందా ?

జ: మీరు అంత మహాకాయుడిలా వున్నారూ అంటే మీ ఎముకలు పెద్దవై వుండాలి. దీనికి మీరేం చెయ్యలేరు. మీ శరీరం పెద్దదిగా వుంటే మాత్రం ఆహార నియమాలు పాటిస్తూ ఎక్సర్‌సైజ్ చేస్తూ వుండాలి. స్వీట్స్ పూర్తిగా మానెయ్యండి. పళ్ళు ఎక్కువగా తీసుకోండి. వంగటం, తిరగటం లాంటి ఎక్సర్‌సైజ్‌లు చేస్తూ వుండండి. ఈత ఈదటం, ఆటలాడటం చేస్తే కొంత గుణం కనిపిస్తుంది.

ప్ర: నా వెంట్రుకలు నిటారుగా వుంటాయి. వుంగరాలు తిరగాలంటే ఏం చెయ్యాలి ?

జ: చాలా తేలిక. తల స్నానం చేశాక కర్‌లర్‌లు గాని చిన్న రోలర్లు గాని (ఇవి బజారులో దొరుకుతాయి) ఉపయోగించండి. వెంట్రుకలు ఆరనిచ్చి ఇవి తీసి వెయ్యండి. మీ వెంట్రుకలు ఉంగరాలు తిరగకపోతే నన్నడగండి. ●

మందారం అంటే మీకు విశ్వాసమేనా? అయితే మరింత విశ్వాసంతో వాడండి— ల్యూర్ ఆల్మండ్ హెయిర్ ఆయిల్!



[illegible]కు ఎందుకు [illegible] గూర్చిన దిగులు? [illegible] షణ రహస్యం గుర్తించండి— [illegible] ఆయిల్ మందారం [illegible]యమైన వాదకంగల [illegible] హెయిర్ ఆయిల్ స్వచ్ఛంగా [illegible] బడింది. దీనిలో ఖనిజాలు. [illegible]దలకు సహాయపడు పోషక [illegible] ఉన్నాయి. జుట్టు [illegible]ట, తలలో [illegible] అన్నీ నివా[illegible] బడతాయి. [illegible]గనిగ [illegible]దే శి[illegible]జ [illegible] పద కోసం-వాడండి ల్యూర్ [illegible] [illegible]యిర్ ఆయిల్.

అందమైన శిరోజ పోషణకు—ల్యూర్ ఆల్మండ్ హెయిర్ ఆయిల్!

సినిమా

ద్విపాత్రాభినయం చేస్తున్నవాళ్లు ఎందరు?

■ ప్రస్తుతం నిర్మాణంలో వున్న చిత్రాలలో ద్విపాత్రాభినయం చేసేవాళ్లు నాగేశ్వరరావు, శోభన్‌బాబు, గుమ్మడి, వాణిశ్రీ, జమున, శారద.

నాగేశ్వరరావు !

గోపాలకృష్ణ ప్రొడక్షన్స్ ప్రారంభించే 'మా ఇద్దరి కథ' చిత్రంలో 'నట సామ్రాట్' అన్నదమ్ముల పాత్రలను పోషిస్తారు. వైరుధ్య స్వభావాలుగొన్న పాత్రలివి. ఈ చిత్రానికి నిర్మాత గోపాలకృష్ణ కథను వ్రాశారు. సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్ అధినేత 'ఆడపడుచు, కథానాయకుడు' చిత్రాల దర్శకుడు అయిన హేమాంబరధరరావు, అక్కినేని నటించే చిత్రానికి సారథ్యం వహిస్తున్న మొదటి చిత్రం యిది. 'శారద' చిత్రంలో మధురమైన సంగీతాన్ని వినిపించిన చక్రవర్తికి యీ చిత్రం సంగీతం యివ్వబడింది. కెమెరా కింగ్ స్వామి యీ చిత్రానికి ఛాయాగ్రాహకుడు.

ఇటీవల గోపాలకృష్ణ ప్రొడక్షన్స్ వారి ఆఫీసులో చక్రవర్తిని కలిశాను. అతడు చాలా హుషారుగా కనిపించాడు. 'ఏమిటండీ భలే జోరుగా వున్నారే ?' అన్నాను. 'నా ఆనందానికి అవధులు లేవు, నా జీవితాశయం ఫలించింది. నాగేశ్వరరావుగారి చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తానని నేను కల కూడా కనలేదు. ఈ చిత్రాన్ని ఒక ప్రెస్టేజిగా తీసుకొని, ప్రతి పాటను హిట్ చెయ్యడానికి ప్రయత్నిస్తాను' అన్నారు చక్రవర్తి.



'ఇంటిదొంగలు'లో జమున

శోభన్‌బాబు !

జెమినీ పిక్చర్స్ హిందీలో విజయఢంకా మ్రోగించిన 'ఆరాధన' చిత్రాన్ని తెలుగులో నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'కలెక్టరు జానకి'ని చేపట్టిన బాలన్ దర్శకత్వం నెరపుతున్నారు. ఈ చిత్రానికి రాజశ్రీ రచనను, కుమార్ సంగీతాన్ని, కపాడియా ఛాయను, దశరథరామిరెడ్డి సహ దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు.

హిందీలో రాజేష్‌ఖన్నా నట జీవితానికి 'ఆరాధన' కొత్త వెలుగును చూపెట్టింది, శోభన్‌బాబు యిప్పటికే వెలుగులో వున్నాడు. 'ఆరాధన' ద్విపాత్రాభినయంతో ఆయన నిండు పౌర్ణమినాటి చందురుడు అవుతాడు. ఈ చిత్రంలో వాణిశ్రీ కథానాయిక ముఖ్య భూమికలను గుమ్మడి, ప్రభాకరరెడ్డి, గీతాంజలి, లత ధరిస్తున్నారు హిందీలో హీరో చెలికాడి వేషాన్ని సుజిత్‌కుమార్ వేశాడు–మంచి పేరు కొట్టేశాడు తెలుగులో ఆ పాత్రను రామకృష్ణ పోషిస్తున్నాడు.

సిమ్లా, డార్జిలింగ్ !

'ఆరాధన' చిత్రం ఇన్‌డోర్ షూటింగు జెమినీ స్టుడియోలో విర్విరామంగా జరుగుతూ వుంది. అక్టోబరు అంతా యీ చిత్రం యూనిట్ డార్జిలింగ్, సిమ్లా ప్రదేశాలలో మకాం పెడుతుంది. చిత్రంలో కనిపించే శృంగార దృశ్యాలను, పాటలను ఆయా చోట్ల చిత్రీకరించడానికి నిర్మాత నిర్ణయించారు. నవయుగ విడుదల.

గుమ్మడి వెంకటేశ్వరరావు!

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న 'సంసారం—సాగరం' షూటింగు దాదాపు ప్రతి రోజూ స్థానిక విక్రం స్టుడియోలో జరుగుతూ వుంది. ఈ కథను దాసరి నారా

యణరావు వ్రాశారు. ఆయన రాసిన కథకు మాటలను రచించే శక్తి ఆయనకు మాత్రమే వుంది కథ + మాటలు వ్రాసిన వ్యక్తి సినిమా అనుకరణ తయారుచేస్తే వుండే సుఖం మరొకరు చేస్తే రాదు. ఇన్ని చేసినా తర్వాత దర్శకత్వం ఆయన చేస్తేనే కథకు సుందర ఆకృతి వస్తుంది.

'సంసారం—సాగరం' చిత్రంలో క్యారెక్టర్ నటుడు గుమ్మడి ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఒకే కడుపున పుట్టిన అన్నదమ్ములు విధివ్రాత ప్రకారం వింత మనస్తత్వాలు కలిగియుంటారు.

హిట్లర్ గెటప్!

అన్నయ్య ఎక్కువమందికి తండ్రియై, వాళ్ళను పోషించలేక, గాలికి వదిలేసి బాధ్యతా రహితంగా జీవితాన్ని గడుపుతుంటాడు తమ్ముడికి పెండ్లి మాట చెపితే తేళ్ళు, జెర్రులూ పాకుతాయి. పెండ్లి అంటే అసహ్యం. ఒక పెద్ద ఫ్యాక్టరీకి యజమానిగా వుంటాడు. నవ్వుతూ వుంటాడు. మంచి మనసుగొన్నవాడు. నీతిగా, నిజాయితీగా బ్రతుకుతాడు హిట్లర్ మీసం పెట్టారు యీ వేషానికి. స్టిల్ చూస్తేనే నవ్వు వస్తుంది. ఇక తెరపై నటించినప్పుడు... మొత్తానికి రాఘవను అదృష్టవంతుడు అనే చెప్పాలి. 'సంసారం — సాగరం' మరొక సంచలనమే.

వా ణి శ్రీ

కథలేని చిత్రాలను, ప్రజలకు నచ్చని చిత్రాలను తీసే అలవాటు విజయా ప్రొడక్షన్స్‌కి లేదు. ఈ సంస్థ నిర్మించిన మంచి చిత్రాలు ఎన్నో ప్రజలకు తెలియదా? 'పాతాళ భైరవి, పెండ్లి చేసి చూడు, గుండమ్మ కథ, మిస్సమ్మ, మాయాబజారు' చిత్రాలు ఎంతటి ప్రజాదరణ పొందినవో మీకు వేరే చెప్పాలా? యావద్భారతం గర్వించదగిన సంస్థగా సర్వశ్రీ నాగిరెడ్డి, చక్రపాణిగార్లు తీర్చిదిద్దారు. పేరుకు అనుగుణంగా విజయాన్ని సాధించారు.

గంగ — మంగ

ఏడు సంవత్సరాల తర్వాత తెలుగు చిత్రం నిర్మిస్తున్నారు. హిందీలో 'సీత అవుర్ గీత' ఎంత బాగా ప్రదర్శింపబడింది? ఆ కథను 'గంగ—మంగ' పేరిట ఈస్ట్మన్ కలర్‌లో నిర్మిస్తున్నారు. ఆంధ్రుల అభిమాన అగ్రనటి వాణిశ్రీ గంగ, మంగ పాత్రలను పోషిస్తూ వుంది హేమమాలిని పాత్ర పోషణకే ప్రజలు కరతాళ ధ్వనులు చెయ్యి, వాణిశ్రీ నటనా వైదుష్యానికి ప్రేక్షకులు ఎంత ఆనందపారవశ్యం చెందుతారో! ప్రముఖ హీరో లిద్దరు యీ చిత్రంలో సంజీవ్ కుమార్, ధర్మేంద్ర ధరించిన పాత్రలను పోషిస్తున్నారు. సహాయ పాత్రలను రేలంగి, సూర్యకాంతం, ఛాయాదేవి, చంద్రమోహన్ పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డి. వి. నరసరాజు సంభాషణలు వ్రాశారు. ఇప్పటి చిత్రానికి వి రామచంద్రరావు దర్శకుడు. ఈ చిత్రాన్ని నాగిరెడ్డి — చక్రపాణిగార్లు నిర్మిస్తున్నారు

జ ము న!

ఈవిడ పరిశ్రమలో కాలిడి యిరవై ఒక్క సంవత్సరాలు పూర్తయినాయి. అదేమి చిత్రమోగాని, ఆమెను ఆరుఏండ్ల క్రితం చూసినప్పుడు ఎలావుందో, యిప్పుడూ అలాగేవుంది అందరికీ యిలాంటి వరాన్ని దేవుడు యివ్వడు నటిగా జమున చెయ్యని పాత్ర లేదు ఆమె చేసిన ప్రతి వేషం ప్రత్యేక గౌరవాన్ని అందుకొనియుంది నాయకులందరిలో సమవుజ్జీగా నిలబడింది. కొన్ని చిత్రాలలో హీరోలనుకూడా తినేసింది అట్టి అసాధారణ ప్రజ్ఞావంతురాలయిన జమునచేత కన్నడ దర్శకుడు రవి ద్విపాత్రాభినయం చేయిస్తున్నాడు.



'మమత'లో కృష్ణంరాజు, విజయలలిత

సినిమా

లక్ష్మి — సరస్వతి

పత్రికా రచయిత జి. వి. జి. కృష్ణ వ్రాసి, కన్నడంలో బాగా ఆడిన చిత్రాన్ని స్టైల్సు తీయడంలో మొనగాళ్లు అన్న పేరును పొందిన మోహన్ బ్రదర్స్ తెలుగులో తల పెట్టారు. ఈ చిత్రానికి 'తాత—మనవడు' నారాయణరావు మాటలను వ్రాశారు. వైవిధ్యమున్న లక్ష్మి, సరస్వతి పాత్రలను జమున నిర్వహిస్తుంది ముఖ్యవేషాలను ఎస్వీరంగారావు, కృష్ణంరాజు, అల్లు రామలింగయ్య ధరిస్తారు. ఈ చిత్రానికి విజయభాస్కర్ సంగీత సారధి. ఈయున్ను కన్నడంలో 'సంగీత సామ్రాట్' అని పిలుస్తారు. అక్కడ కాస్ట్లియస్ట్ సంగీత దర్శకుడు, ప్రజలకు నచ్చినవాడు ఈయనే, తెలుగు చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నది యిప్పుడే. ఈ చిత్రం షూటింగు సెప్టెంబరులో ఆరంభం.

శా ర ద !

రెండుసార్లు 'ఊర్వశి' బిరుదాన్ని అందుకొన్న ఏకైక నటి మన శారద. మనశారద అని ఎందుకు అంటున్నానంటే ఆవిడను మరొక భాషవారు గుర్తించి నందున, మరొక భాషలో వుత్తమనటిగా రెండు పర్యాయములు బిరుదు పొందినందున. అయినా ఆవిడ తెలుగుగడ్డ కన్న బిడ్డ గాబట్టి మన శారద అన్నాను. ఇటీవల విడుదలైన 'శారద' చిత్రంలో ఊర్వశి ఎంత గొప్పగా జేసిందో, మీకే తెలుసు.

రాధమ్మ పెళ్లి

శ్రీ లక్ష్మినరసింహా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న 'రాధమ్మ పెళ్లి' చిత్రంలో తల్లి, కూతురుగా శా ర ద ద్విపాత్రాభినయం చేస్తుంది. ఈవిడ రెండు వేషాలను ఒకే చిత్రంలో వెయ్యడం యిదే ప్రధమం. ఈ చిత్రానికి కధ, మాటలు, సినిమా అనుకరణ + దర్శకత్వంను దాసరి నారాయణరావు నిర్వహిస్తున్నాడు. హీరోగా కృష్ణ నటిస్తారు. సహాయ పాత్రలను రాజబాబు, రమాప్రభ, అల్లు రామలింగయ్య మరియు సత్యనారాయణ పోషిస్తారు. 'అన్నెం పున్నెం ఎరుగని అమాయకురాలిపై అపవాదును, అభియోగాన్ని ప్రయోగించిన సంఘంలోని చీడ పురుగుల నిజరూపాలను, దొంగ బుద్ధులను బయటపెట్టి, దుర్మార్గుల దుష్టచేష్టల వల్ల ఎంతమంది 'ఆహుతి అవుతున్నారు' అన్న అంశంపై 'రాధమ్మ పెళ్లి' కధ



'మైనరుబాబు'లో శోభన్ బాబు, వాణిశ్రీ.

సృష్టించబడింది. ఈ చిత్రాన్ని మావుళ్లయ్య, రామతారకం నిర్మిస్తున్నారు. రమేష్ నాయుడు సంగీత సారథి.

నటి పేరుతో సినిమా!

స్వాతి ఇంటర్నేషనల్ ఒక క్రయిమ్ కమ్ ఫ్యామిలీ సెంటుమెంటు చిత్రాన్ని తెలుగులో నిర్మిస్తున్నారు. కథను వ్రాసిన వ్యక్తి పేరును తెలుపవద్దు అని (ఎస్. కె. వి. రెడ్డి) నిర్మాత విశ్వనాధరెడ్డి చెప్పారు. మాటలను 'విశ్వామిత్ర' రాశారు ఇది ఆయన కలంపేరు అనుకుంటాను. ఈ చిత్రానికి కందస్వామి కూర్పును, బి. ఎస్. కృష్ణ కళను, చక్రవర్తి సంగీతాన్ని, ప్రసాద్ సహాయ దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. వి క్ర మ లో రెండు షెడ్యూళ్ల షూటింగు జరిగింది. 'కొరడా రాణి' కె. ఎస్. రెడ్డి దర్శకత్వంలో తయారయ్యే చిత్రం ఇది.

జ్యోతిలక్ష్మి ద్విపాత్రాభినయం చేస్తున్నది. ఆమె పేరులోని రెండు పదాలయిన జోతిని, లక్ష్మిని సినిమాపేరుగా పెట్టారు. చిత్రం పేరు 'జోతి—లక్ష్మి' ఈ చిత్రంలో రామకృష్ణ, నాగేష్, ప్రభాకరరెడ్డి, సావిత్రి, రమాప్రభ ముఖ్యపాత్రధారులు.

ముఖ్యపాత్రలో జ్యోతిలక్ష్మి

చిత్రాంజలి పిక్చర్స్ నిర్మిస్తున్న 'మనుషులు—మట్టి బొమ్మలు' చిత్రంలో తానొక ముఖ్యపాత్రను పోషిస్తున్నట్లు, ఆ పాత్ర తన మనస్సుకు నచ్చిన మొదటి మంచి పాత్ర అయినట్లు జ్యోతిలక్ష్మి చెప్పింది. సికింద్రాబాదు 'పారడైజ్' థియేటరు యజమాని కృష్ణ తీసే యీ చిత్రంలో కృష్ణ, జమున ప్రధాన పాత్రధారులు చిరంజీవి భాస్కర్ దర్శకుడు.

భాస్కర ప్రతాపం!

ఈ భాస్కర్ దర్శకత్వశాఖలో ప్రవేశించినదాది, అందులో ఏకాగ్రతను పెట్టి, శాఖలను క్షుణ్ణంగా నేర్చుకొన్నాడు గాబట్టే యింత త్వరగా దర్శకుడు కాగలిగాడు. పి. చంద్రశేఖరరెడ్డి వద్ద సహాయకుడిగా 'బడి పంతులు'కు పని చేసినప్పుడే చెప్పాను భాస్కర్ త్వరలో దర్శకుడు అవుతాడని. అలాగే అయ్యాడు.



everest/531 b/PTM TL

సినిమా

మొదటి ప్రయత్నం!

'మనుషులు—మట్టి బొమ్మలు' చిత్రాన్ని ఎకిందరాబాదువాసి కృష్ణ నిర్మిస్తున్నారు ఆయనకు సినిమా తీయడం యిదే మొదటి అనుభవం భాస్కర్‌కి యిదే మొదటి ప్రయత్నం ప్రయత్నం మొదటిదేగావచ్చు ప్రతాపం వున్నవాడే అనిపించింది రీకింగును పరికించినప్పుడు ఈ చిత్రానికి మోదుకూరి జాన్సన్ రచనను, ఏ ఆర్ కె మూర్తి ఛాయను, శంకర్ సంగీతాన్ని నిర్వహిస్తున్నారు ప్రధాన పాత్రలను కృష్ణ, జమున, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, జ్యోతిలక్ష్మి, రమాప్రభ పోషిస్తున్నారు 'కళా వాచస్పతి' జగ్గయ్య ఒక ముఖ్యభూమికను నిర్వహిస్తున్నారు ఈ చిత్రం పూర్ణా పిక్చర్స్‌ద్వారా విడుదలవుతుంది

శంకర్ స్కోర్

'మనుషులు—మట్టి బొమ్మలు' చిత్రానికి శంకర్ సంగీత సారధి ఇటీవల యీ చిత్రంలోని పాటలను పత్రికల వాళ్ళకు వినిపించారు ఆరింట దేనికి మొదటి మార్కులు యివ్వాలో అర్ధంగాకుండా వుంది శంకర్ బాగా స్కోర్ చేశారీ చిత్రంలో



'మనువు—మనసు'లో ముక్కామల, ప్రకాష్, విజయలలిత

ఇంటి దొంగలు

సుభాషిణి ఆర్ట్ పిక్చర్స్ నిర్మించిన చిత్రం యిది కథను భమిడిపాటి వ్రాశారు మాటలను ఆయనే సమకూర్చారు ఈ చిత్రానికి కోదండపాణి సంగీతాన్ని, బి ఎస్ కృష్ణ కళను, శేఖర్—సింగ్ ఛాయను నిర్వహిస్తున్నారు ఈ చిత్రానికి పూర్ణా పంపిణీదారులు

కొత్త తరహా కథ

గత వారం రాజ్యలక్ష్మి థియేటరులో 'ఇంటి దొంగలు' సినిమాను (11 రీళ్ళు) చూశాను చిత్రం ప్రారంభంనుండీ చివరి దృశ్యం వరకు కడుపుబ్బ నవ్వించింది నాతోబాటు చూచిన యిరవైమంది అదే మాటను అన్నారు భమిడిపాటి రాసిన హాస్యపు మాటలకు, హేమాంబరధరరావు చిత్రీకరణలో జనించిన ఎఫెక్ట్సును నేను రాయడంకన్నా, ప్రేక్షకులు చెప్పడం వుచితం ఇదొక కొత్త తరహా కథ లోగడ వచ్చిన హాస్య చిత్రాలకు దీనికిగల వ్యత్యాసం బోలెడంత

ఈవిడ జమునా!

'ఇంటి దొంగలు' చిత్రంలో లక్షాధికారిణిగా జమున నటించింది ఆమె ఆస్థి కోసం యింట్లో చేరిన అయినవాళ్ళు యిద్దరు ఎన్నో పథకాలు వేస్తారు ఇంటి దొంగలుగా సత్యనారాయణ, అల్లు రామలింగయ్య నటించారు భలే హుషారుగా నటించారు ఇంటి దొంగలను ఈశ్వరుడయినా పట్టలేడంటారు కానీ ఇంటి అల్లుడు పట్టేశాడు అల్లుడిగా కృష్ణంరాజు హుందాగా నటించారు ఇందులో జమున ఎంత చిన్నదిగా వుందో? పదహారేండ్ల పడుచు పిల్లా అనిపించింది ఆవయస్సులో వుండే హుషారు, జోరు జమునలో కనిపించింది ఈ సినిమా చూసినంతసేపూ నవ్వుతూ వుండాల్సిందే, థియేటర్సు నవ్వుల వర్షంతో నిండవలసిందే

శ్రీధర్‌కి మంచి రోజులు

వస్తాయి అనిపించింది దేవీశంకర్ పిక్చర్స్ వారి 'విశాలి' చిత్రం చూసినప్పుడు ఇందులో శ్రీధర్‌కి ఊర్వశి భర్త వేషం

లభించడమే పెద్ద అదృష్టం ఇంత పెద్ద వేషాన్ని యిచ్చినందుకు, ఎంతో బాగా చేసి, సెహభాష్ అనిపించాడు శ్రీధర్ ఇతడు ఈజీగా నటించడానికి కారణం శారద యిచ్చిన ధైర్యం, ప్రోత్సాహం అనే చెప్పాలి శ్రీధర్‌కి ఒక నటుడికి కావలసిన అన్ని అర్హతలు వున్నాయి అని యీ చిత్రం ఋజువు చేస్తుంది మనిషిలో స్టయిల్ వుంది వాయిస్‌లో మెచూరిటీ వుంది పాత్రను అర్థం చేసుకొని నటించే ప్రతిభ వుంది 'విశాలి'లో ధీశాలిగా నిలబడ్డాడు చిరంజీవి శ్రీధర్ ఈ చిత్రాన్ని గుత్తికొండ గోపాలరావు సమర్పిస్తున్నారు

విశాలి వేషం

నవలా రచయిత్రి తమిరిశ జానకి విరచితమైన 'విశాలి' నవల పాఠక లోకాన్ని ఎంత ఆకట్టుకుందో వేరే చెప్పాలా ? ఆ నాయిక పాత్రను శారద నటించింది ఆ పాత్రలో ఆమె జీవించినట్లు నటించింది శారద పాత్రలో అనూహ్యమైన నటనను ప్రదర్శించిన శారద విశాలిగా విశేషంగా ప్రజలను ఆకట్టుకొంటుంది. ఈ చిత్రానికి ఆచార్య ఆత్రేయ రచయిత పుహశేంది సంగీత సారధి

కృష్ణంరాజు పాత్ర !

'విశాలి'లో హీరోయిన్ అన్నయ్య రామంగా కృష్ణంరాజు నటించాడు రచయిత్రి రాసిన పాత్రకన్నా మిన్నగా కనిపిస్తాడు కృష్ణంరాజు అతడి నట జీవితంలో చెప్పుకోదగిన మరొక పాత్ర యిది సహాయ పాత్రలను విజయలలిత, రమాప్రభ, జి వరలక్ష్మి, నాగయ్య, కె వి చలం పోషించారు ఈ చిత్ర దర్శకత్వాన్ని, ఎడిటింగును అక్కినేని సంజీవి నిర్వహించారు 'విశాలి' చలన చిత్రంగా నిర్మించినది కె రామమోహనరావు, వి అప్పారావుగార్లు ఈ చిత్రం ఆంధ్రలో తారకరామ, సీడెడ్‌లో నవభారత్, నైజాంలో శ్రీ తారకరామ ద్వారా విడుదలవుతుంది

కొత్త నటుడు—

కష్టమైన పాత్ర!

'నేను నటించిన మొదటి చిత్రం 'పద్మవ్యూహం'. అందులో నేను కొంత జంకుగా నటించాను సినిమాను చూసిన ప్రేక్షకులు సద్విమర్శలు చేశారు. వాటిని నేను దీవెనలుగా తీసుకొన్నాను ఏదో కొత్తవాడిని తప్పులు చేశాను

'మనుషు — మనసు'లో హీరోగా నటిస్తున్నాను ఇందులో నే ధరిస్తున్నది చాలా కష్టమైన పాత్ర ప్రేమించినది చంద్రకళను, పెండ్లి చేసుకొన్నది పిచ్చిపిల్ల విజయలలితను నేను ఎందుకు అలా చేశానో అర్థం చేసుకోలేని చంద్రకళ నాపై కక్ష బూనింది ఒక ధనవంతుడ్ని, అరవై ఏండ్లవాడిని పెండ్లి ఆడింది నన్ను రంపపు కోత పెట్టింది ఆవిడ యింట్లో నేను చేరవలసి వచ్చింది పగ పట్టిన పాములాగా ప్రవర్తించింది ఒక వైపు ఇల్లాలు, మరొక వైపు ప్రియురాలు—ఈ యిద్దరి మధ్యా సతమతమయ్యే వేషం నాది నా శక్తిమేరకు చేశాను నా నటనలో గాని, వాచకంలోగాని, భావప్రకటనలోగాని తప్పులుంటే నిర్మొహమాటంగా తెలియ చెయ్యండి మీరిచ్చే సలహాలను పాటిస్తాను నేనూ యీ పరిశ్రమలో ఒక నటుడిగా నిలబడడానికి ప్రయత్నిస్తాను' అన్నాడు, ప్రకాష్



'విశాలి'లో శ్రీధర్, జి. వరలక్ష్మి, శారద, నాగయ్య.

సినిమా

మనువు — మనసు

సౌంధ్యశ్రీ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న యీ చిత్రానికి కథ, సినిమా అనుకరణ, దర్శకత్వంను పి. చిన్నపరెడ్డి చేపట్టారు మాటలను గోపి వ్రాశారు. ముఖ్యపాత్రలను చంద్రమోహన్, రేలంగి, రమణారెడ్డి, ముక్కామల, కృష్ణకుమారి, మాలతి పోషిస్తున్నారు. పి. త్రినాధరావు తయారు చేసే యీ చిత్రం తారకరామద్వారా విడుదలవుతుంది.



'ఖైదీబాబాయ్'లో రామకృష్ణ, శోభన్ బాబు

ఉత్తమ చిత్ర

ఉత్తమ కథని ఎన్నుకొన్నారు ఉత్తమ చిత్ర అధినేత (మనసు — మాంగల్యం) కుటుంబరావు మనసు—మాంగల్యం కథకు మాత్రం ఏం తక్కువ? ప్రత్యగాత్మగారు ఎంత గొప్పగా తీశారాచిత్రాన్ని యీయాంటి సెంటిమెంటును మనవాళ్లు అంగీకరించి యుంటే, ఆ చిత్రం రజత వుత్సవం జరుపుకుని యుండేది ఇప్పు డెన్నుకొన్న కథ చాలా వుదాత్తమైనది ఈ కథకు సరైన నాయకుడు రామారావుగారు ఆయనకు కథ బాగా నచ్చింది హీరోగా అంగీకరించారు

మంచి మనిషి తర్వాత

ప్రత్యగాత్మ దర్శకత్వం నెరపుతున్న చిత్రంలో ఎన్టీ రామారావు నటించడానికి ఒప్పుకొన్న చిత్రం, కుటుంబరావు తీయబోయే చిత్రమే ఈ చిత్రానికి ప్రత్యగాత్మ సంభాషణలను సమకూరుస్తున్నారు

ప్రత్యగాత్మ రచన

ప్రముఖ దర్శకుడు మాత్రమే కాదు ప్రత్యగాత్మ చక్కటి రచయిత కూడా వీరి రచనా రమణీయతను 'మా యింటి మహాలక్ష్మి, తండ్రులు—కొడుకులు, పునర్జన్మ, ఆడపడుచు' చిత్రాలు చూస్తే తెలుస్తుంది ఎంత మంచి రచయితో, అంత మంచి చిత్రానుకరణ చెయ్యగల చతురులు ప్రత్యగాత్మ దర్శకత్వంలో, రచనలో, సినిమా అనుకరణలో ప్రత్యేకతనుగొన్న యీ వ్యక్తికి ప్రత్యగాత్మ పేరు ఎంత ముచ్చటగా కుదిరింది


అన్‌హోని దర్శకత్వం

హిందీ చిత్రం విడుదలగాకముందే 'అన్‌హోని' హక్కులను పి ఏ పి సుబ్బారావు కొన్నారు 'పల్లెటూరి బావ' తర్వాత చిత్రంగా దీనిని నిర్మిస్తారు ప్రత్యగాత్మ దర్శకత్వంలో యీ చిత్రం తయారవుతుంది

చదువు—సంస్కారం

'తాత—మనవడు' సిల్వర్‌జూబ్లీని చవి





DC.G.49 TL

కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో నోటి దుర్వాసనను ఆపండి... రోజంతా దంతక్షయాన్ని నివారించండి!

కాల్గేట్ 10 మందిలో 7 గురికి వెంటనే నోటి దుర్వాసనను నివారించినదని, భోజనము అయిన వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొంటే ఎక్కువ దంత క్షయమును, ఎక్కువ మందికి అరికట్టినదని దంతశాస్త్ర చరిత్రలో పూర్వము ఎప్పుడూ ప్రకటింపబడనట్లు శాస్త్ర పరీక్షలు నిరూపించేయి. ఎందుకంటే: కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో ఒకసారి పళ్లు తోముకొంటేనే 85% వరకు నోటి దుర్వాసన మరియు దంతక్షయమును కలిగించే సూక్ష్మ క్రిములు పోతాయి. ఎంత చక్కని పెప్పర్‌మెంట్ రుచి కూడ ఉంది—కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో రోజూ పళ్లు తోముకొనుటకు పిల్లలు యిష్టపడతారు!

పూర్తి దంత రక్షణకు
కాల్గేట్ టూత్ బ్రష్
వాడండి
15 రకములలో-ప్రతివారికి
అనువైనది లభించును.

శుభ్రమైన, తాజా శ్వాసకు మరియు తెల్లగా మెరిసే పళ్లకు...
ఎక్కువ మంది జనులు ప్రపంచములో ఏ యితర టూత్ పేస్టుకంటే కాల్గేట్‌నే కొంటారు!



చూసింది. 'సంసారం — సాగరం' మూడు వంతులు పూర్తయింది. షెడ్యూలు ప్రకారం షూటింగు జరిగితే సెప్టెంబరుకల్లా చిత్రం పూర్తవుతుంది.

'సంసారం — సాగరం' అయిన వెంటనే 'చదువు—సంస్కారం' ఆరంభం అవుతుంది. కథ, మాటలు, సినిమా అనుకరణ, దర్శకత్వం షరా మామూలే. ఈ చిత్రంలో ఒక వింత జరగబోతుంది.

ఏమిటా వింత?

ఆదినుండి మొండి పట్టుదలకు, ధైర్యానికి పెట్టింది పేరు రాఘవ. ఇప్పుడు వేరే చెప్పాలా? డబ్బు వుంది; బ్యానర్ వేల్యూ వచ్చింది. అందుకే 'చదువు—సంస్కారం'లో కొత్త నటీ నటులను పరిచయం చెయ్యాలన్న మంచి తలంపు నిర్మాతకు ఏర్పడింది. ఆ తలంపుకు దర్శకుని సమ్మతి దొరికింది. పంపిణీవాళ్ళ ఆమోదం లభించింది,

కలర్ చిత్రం!

అంతా కొత్త నటీ నటులతో నిర్మిత మయ్యే 'చదువు—సంస్కారం' ఈస్ట్‌మన్ కలర్‌లో తయారుచేసే వుద్దేశం రాఘవకు వుంది. ఎవరు వున్నా లేకపోయినా క్యారెక్టర్ యాక్టర్ ఎస్వీ రంగారావు మాత్రం తప్పనిసరిగా వుంటారు, యీ చిత్రంలో. ఆయన లేకుండా సినిమా తీసే మనిషి కాదు రాఘవ.

275 చిత్రాల నటుని నిర్ణయం

ప్రేక్షకులలో రాజబాబుకు హీరో నాగేశ్వరరావు, రామారావుగార్లకు వున్నంత గ్లామరు వుంది. సినిమా చూసే ప్రతివాడు రాజబాబు లేకపోతే చప్పరిస్తున్నాడు. అంత పాపులారిటీని ఆర్జించిన హాస్య నటులలో యితడు మూడవవాడు. ఒకప్పుడు స్వర్గీయ శివరావు, తర్వాత రేలంగి, యిప్పుడు రాజబాబు.

ఇప్పటికి 275 చిత్రాలను పూర్తి చేశాడు రాజబాబు. ఎన్నో పాత్రలను ప్రతిభావంతంగా పోషించాడు హాస్య రసపోషణ మాత్రమే గాక, కరుణ రసపోషణలో కూడా కడు సమర్థుడు అనిపించుకొన్నాడు. అలాంటి రాజబాబును ప్రతి నిర్మాత కావాలని కోరుకోవడంలో ఆశ్చర్యం ఏముంది? కానీ, ఆయన ఎంతమందికని చెయ్యగలడు.

సినిమా

పది చేస్తే చాలు...

'ఎక్కువ చిత్రాలలో నటించడంవల్ల ఆరోగ్యం దెబ్బ తింటుంది. ఇంటి దగ్గర పిల్లలతో కాలక్షేపం చెయ్యడం వీలుపడకుండా వుంది. అందుకే పది చిత్రాలలో చేస్తే చాలు' అని నిర్ణయం తీసుకొన్నాడు, నవ్వుల రాజబాబు. 'సమాజం'లో నట జీవితాన్ని ప్రారంభించిన రాజబాబుకు సమాజంలో యిప్పుడున్న స్థానం ఎంత? అనూహ్యం, అనన్యం. కృషితో పైకి వచ్చాడు పైకి వచ్చినా, గర్వం లాంటి చెడ్డ అలవాటును వంటబట్టనీక, అందరికీ మంచివాడుగా వుంటున్నాడు రాజబాబు.



'అందాల రాముడు' లో నాగేశ్వర రావు, లత.

అనిల్ ఆర్ట్స్!

అఖిలభారత వుత్తమశ్రేణి దర్శకులలో ఒకరయిన తాతినేని ప్రకాశరావుగారి మనవడి చిత్రం షూటింగు ఆగస్టు అయిదున ప్రసాద్‌లో ఆరంభమైంది. ఈ చిత్రానికి కథను, దర్శకత్వాన్ని, సినిమా అనుకరణను అనిల్‌కి తాతయ్య అయిన ప్రకాశరావు నిర్వహిస్తున్నారు.

కృష్ణ-విజయనిర్మల!

తాతినేని ప్రకాశరావుగారి కథకు భమిడిపాటి మాటలను వ్రాశారు. ఈ చిత్రంలో కృష్ణ, విజయనిర్మల ప్రధాన జంటగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి తాతినేని చలపతిరావు సంగీతాన్ని సమకూరుస్తున్నారు.

సావిత్రి-గుమ్మడి

ఇదే చిత్రంలో సావిత్రి, గుమ్మడి మరొక జంటగా నటిస్తున్నారు. కథకు కీలకమైన పాత్రను ఎస్వీ రంగారావు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి బాలకృష్ణన్ ఛాయాగ్రాహకుడు. సహాయ భూమికలను పద్మనాభం, రాజబాల, శ్రీ విద్య, అల్లు రామలింగయ్య ధరిస్తున్నారు. తారకరామ విడుదల.

తారకరామ పిక్చర్స్!

అక్టోబరులో కొత్త చిత్రం ప్రారంభించబోతున్నారు. దర్శకుడిగా డి. యోగానంద్‌ను, సంగీతసారథిగా మహదేవన్ను ఎన్నుకొన్నారు. 'నటరత్న' నాయకుడిగా నటిస్తున్న యీ చిత్రాన్ని కె. డి. వి. ప్రసాద్ నిర్మిస్తారు. రచనను మోదుకూరి జాన్సన్‌కి యిచ్చారు నిర్మాత.

జై ఆంధ్ర—జై తెలంగాణా

'ఉక్కు కాకాని, వీర కాకాని' మనకిక లేరు. కానీ ఆయన ఆశయాలను మనం నెరవేరిస్తే ఆయన ఆత్మకు శాంతి లభిస్తుంది. ఆయనపట్ల తమకున్న భక్తి ప్రపత్తులకు సూచనగా శ్రీ బి.ఎన్. మూర్తి 'శ్రీ వీర కాకాని పిక్చర్స్' అనెడి సంస్థను స్థాపించారు. 'జై ఆంధ్ర—జై తెలంగాణ' చిత్రాన్ని తలపెట్టారు. పి. లక్ష్మీదీపక్‌చేత డైరెక్టు చేయిస్తారు.

—శ్రీనివాస్ ●

సామాన్య ప్రజల జీవితదృశ్య కావ్యం

సమాజంలోని బహు కొద్ది మంది స్వార్థపరుల, చీడపురుగుల బొజ్జలు నింపడానికి విలాసాలకూ మాత్రమే ఉపయోగపడే నేటి — సామాజిక వ్యవస్థ సామాజిక ధర్మం—మారాలని ప్రబోధించే గాంధీజీ ఆశయాలను గుర్తు చేస్తున్న సంచలన చిత్రమే — "గాంధీ పుట్టిన దేశం"

ఇది మంచి చెడుల మధ్య సాగే భారత సంగ్రామం

ఇది—ఈ చిత్రం—కంటికి కన్పించని ఏ దేవతల, రాక్షసుల గాథో కాదు దేశంలోని మంచి చెడులకూ సమాజంలో సామాన్యుల దుష్టశక్తుల మధ్య సాగే నంకుల సంగ్రామం!! సామాన్యులం మన అందరి బాధామయ గాథ!!! అందుకే అందరి ఆదరణ పొందుతోంది



"గాంధీ పుట్టిన దేశం"లో నిర్మల లత

హృదయాలకు హత్తుకునే సన్నివేశాలు

మనకు నిత్యం తారసపడే వ్యక్తుల ప్రతిబింబాలే ఈ చిత్రంలో భూమికలు.



"గాంధీ పుట్టిన దేశం"లో జానకి

సమాజానికి చెదలు పట్టిస్తున్న "చీడ పురుగుల దుర్మార్గాలు మనుష్యుల మేలుకై నిలచి పోరాడే మనుష్యుల జీవితాలూ ఈ చిత్రంలో-సహజ సన్నివేశాలు ప్రేక్షకుల హృదయాలను రగిలించి కర్తవ్యంవైపు కదలించేలా చిత్రించబడిన చిత్రం ఇది

ప్రతి పాత్రా ఒక సందేశమే!

తెలుగుచిత్రాలలో అరుదుగాకన్పించినా అద్భుతంగా నటించే - గొప్ప నటి షావుకారు జానకి జడ్జిగా ఉదాత్తమైన భూమికను పోషించారు అడవి గాచిన వెన్నెల అయిన ఆమె జీవిత గాథ—ఈ చిత్రంలో ఒక చక్కని ఉపకథ చదువుకున్న దంపతులకు హెచ్చరిక—కలో గెంజో త్రాగి తమ కొంపలో తామున్నా దుష్ట శక్తుల ఘోరకృత్యానికి గురైన కోడలుగా నూతన నటి లత అత్తగా నిర్మల నటన ప్రేక్షకుల కళ్లు చెమ్మగిల్ల చేస్తుంది.



"గాంధీ పుట్టిన దేశం'లో పద్మనాభం

సామాన్య పత్రికారచయితగా తన ఆయుధం గంట్రగొడ్డలి (పత్రిక)తో సమాజంలోని చీడ పురుగుల దుర్మార్గాన్ని చెండాడి నవ్వించి ఆశ్చర్యపరచే పాత్రగా పద్మనాభం నటన అపూర్వం

ఇలా ప్రతి పాత్రా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది ఇది మన కథగా మన నిత్య సంగ్రామంగా భావింపచేస్తుంది జాతీయ బహుమతిపొందిన 'పండంటి కాపురం' చిత్రానికి దర్శకత్వం వహించిన లక్ష్మీదీపక్ ఆ చిత్రానికి కథను వ్రాసిన నటుడు డా॥ ప్రభాకర రెడ్డి ఈ చిత్రానికి దర్శక నిర్మాతలు కావటం ఒక విశేషం

మంచి చిత్రాలకై ఎదురుచూసే ప్రేక్షకుల కోరిక ఈ చిత్రంతో తీరిందనే చెప్పాలి

వారఫలం

14-9-1973 శుక్రవారం మొదలు 20-9-1973 గురువారం వరకు

మేషం:— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం:— చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. అధిక వ్యయం జరుగుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మిధునం:— మీ ఆలోచనలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాల్లో చికాకులు యేర్పడుతాయి. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. పోటీవారిలో గౌరవం బాగుంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

సింహం:— వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. మీకంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు:— పుణ్యకార్యాలు చేస్తారు. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కన్య:— లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. నూతన వ్యవహారాలు లాభించవు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. సంతోషకరమైన సమాచారం అందుతుంది.

తుల:— మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో అనవసరమైన శ్రమ కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం:— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి. పోటీవారితో వాదప్రతివాదాలు తగవు. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

ధనుస్సు:— మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది.

స్త్రీలకు:— సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

మకరం:— సామాన్యమైన పనులకు కూడా మీరు యెంతో కృషి చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు. వారం మధ్యలో వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

కుంభం:— వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. అనుకూలమైన వార్తలను వింటారు. వారం మధ్యలో స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు.

స్త్రీలకు:— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ప్రయాణాలు వాయిదా పడతాయి.

మీనం:— ఇతరులతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

—మహేష్ ●



అందమైన అతివకు
అపూర్వమైన
క్రొత్త రకపు సబ్బు
LUX
LUX SUPREME
లక్స్
సుప్రీమ్
బ్యూటీ క్రీమ్ కూడ కలిగినది
లక్స్ సుప్రీమ్ మీ ముఖ చర్మము పట్టువలె
మృదువుగా, అందముగా ఉండుటకు అపూర్వమైన
క్రొత్త సబ్బు. దానిలో మాత్రమే బ్యూటీ క్రీమ్ కూడ ఉంది.
పుష్కలముగా వచ్చే దాని నురుగులో బ్యూటీ
క్రీమ్ ఉన్న అనుభవము మీకు నిజంగా కలుగుతుంది.
లక్స్ సుప్రీమ్‌యొక్క నురుగు మీ
ముఖమునకు మెరుగులు పెడుతూంటే, దా
క్రొత్త సువాసనతో మీరు వెలుగొందుతారు
లక్స్ సుప్రీమ్‌తో మీ అందమునకు రాణింపు చేకూర్చుకోండి.
బ్యూటీ క్రీమ్‌గల ఏకైక సబ్బు యిదే.
మైసూరు స్టేటు, హైదరాబాద్ మరియు
సికింద్రాబాద్ అందు లభించును.

రంగుల కల

(10వ పేజీ తరువాయి)

[illegible]

అందుకోసం మధుమతి ఒక కార్డు వ్రాసింది. తన యింటి అడ్రెసు తెలియ జేస్తూ ఒక సాయంత్రం వీలుచేసుకుని రమ్మని వ్రాసింది.

'ఎప్పుడో ఎందుకు? ఈ సాయంత్రమే వెళ్తాను' అనుకుంది రేఖ.

మధుమతిని చూడాలన్న ఆనందంలో ఆమెకు కాలేజీకికూడా వెళ్ళి బుద్ధికాలేదు. తప్పనిసరిగా వెళ్ళినా ఆమె మనసు క్లాసులో వింటున్నా పాఠంమీద ఏమాత్రం లగ్నం కాలేదు.

ఎలాగో నాలుగు గంటలకు కాలేజీనుండి బయటపడ్డాక యింటికివెళ్ళి సాధ్యమైనంత అందంగా అలంకరించుకుని ఉన్నవాటిలో ఖరీదైన చీరను కట్టుకుని మధుమతి అడ్రెసు చేతపట్టుకుని రిక్షాఎక్కి బయలు దేరింది రేఖ.


ఆమె యిచ్చిన నంబరుగల యింటిని తెలుసుకోవటానికి అరగంట పట్టింది రేఖకు. 'ప్రఖ్యాత రచయిత్రి మధుమతి యిక్కడకు వచ్చినట్లు ఎవరికీ తెలీదా? యింటి నంబరు చెప్పకపోయినా ఆమె పేరు వినగానే ఆమె యిల్లెక్కడో చూపించేవాళ్ళు ఎక్కడా లేరే' అన్న ఆలోచన ఆ అర గంటలోనూ ఆమెను వేధించసాగింది. పోనీలే. ఆమె వస్తే యిదురోజా లేగా అయింది. కొన్నాళ్ళు పోతేగాని చుట్టు ప్రక్కల వాళ్ళందరికీ తెలియదు' అని సరి పెట్టుకుంది.

తీరా ఆ నంబరుగల యింటిని చూసేక అది మధుమతి యిల్లా కాదా అన్న సందేహం కలిగింది రేఖకు. పాతకాలం నాటి సున్నం వెలిసిపోయిన చిన్న డాబా. ఆ డాబా చుట్టూ మురికి కాలవలు, రోడ్డునిండా చెత్తాచెదారం. ఇలాటి పరి సరాలలో, యింత పాత యింట్లో—లక్షలాది పాఠకులను మెప్పించే రచనలను చెయ్య గలిగిన వ్యక్తి ఎలా నివసిస్తుందో తనకి అంతుపట్టలేదు.

ఐనా మధుమతి యిచ్చిన నంబరుగల యిల్లు అదే కనుక తప్పనిసరిగా కొయ్య గేటును తెరచుకుని మెల్లగా లోపలికి ప్రవేశించింది. ఆ గేటను తెరుస్తున్న ప్పుడు దానిని మూసి ఉంచటంకోసం దానికి కట్టిన గుడ్డపీలికను చూసి మనసు అదోలా ఆయిపోయింది రేఖకు.

ఒక ఆరేళ్ళపాప బయటకు వచ్చింది. బహుశా యింటివాళ్ళ పిల్ల అయి ఉంటుం దనుకుని 'రామ్మూర్తిగారు అద్దెకు ఉంటున్నది యీ యింట్లోనేనా?' అని అడిగింది రేఖ.

'రామ్మూర్తిగారు ఆఫీసునుండి యింకా రాలేదు. మా అమ్మ ఉన్నది యింట్లో.



నటరత్న ఎన్. టి. రామారావుగారి సోదరులు, ప్రముఖ చలనచిత్ర నిర్మాత శ్రీ త్రివిక్రమరావుగారు తమ పుత్రిక చి. సౌ. మీనాక్షిని, కీ. శే. ఎ. కృష్ణయ్య, శ్రీమతి శేషారత్నమ్మగారల పుత్రుడు చి. శ్రీనివాసరావు (పి హెచ్.డి. ఇంజనీరింగ్ లాస్ఏంజలిస్)కు ఇచ్చి తిరుచానూరులో 3-8-73 తేదీన వైభోపేతంగా వివాహం జరిపించినప్పటి చిత్రం.

[illegible]

ఎదిరివడింది రేఖ. 'ఏమిటో? ఏమిటి ముక్కుతో, మాసిన బట్టలతో ఉన్న యీ నల్లని పాప మధుమతి కూతురా?'

రేఖ యింకా తేరుకోకముందే పాప లోపలికి పరుగెత్తుకు వెళ్ళి తల్లి చెయ్యి పట్టుకుని వచ్చింది 'అమ్మా—ఆంటీ అదుగో!' అంటూ.

'మధుమతిగారు...'

'నేనే మధుమతిని. మీ పేరు...'

'రేఖ'

'ఓ! రేఖా! రండి.' ఆనందంగా ఆహ్వా నించింది మధుమతి.

రేఖ అయోమయంగా లోపలికి నడి చింది.

'ఈమె... ఈమె... మధుమతి ... ఎలా? అసంభవం' అంటోంది ఆమె మనసు.

'కాదు. ఈమె మధు తే' అని వివేకం నచ్చచెప్తోంది.

ఎంతో అద్భుతమైన సౌందర్యంతో వెలిగిపోతుంది అనుకున్న మధుమతి అంత సామాన్యంగా ఉందేమిటి? పోనీ అందం సంగతటుంచి కనీసం తను ఊహించుకున్న తేజస్సులో నూరోవంతైనా ఈమెలో లేదే. అబ్బ! ఇల్లు ఎంత సేరగా ఉంది! పగుళ్ళుబారిన గోడలు, అక్కడక్కడ గంటలువడిన పాతకాలంనాటి నాపబండలు పరచిన నేలా...రంగు వెలిసిన పేము కుర్చీలు, దండేలకి వేళ్ళాడుతున్న మాసిన బట్టలు...

'అతి కష్టంమీద యీమాత్రం యిల్లు దొరికింది. అద్దె నూటఏభై రూపా యలు. రెండే రెండు గదులు. బాత్‌రూమ్ కూడా సెపరేట్‌గా లేదు. మాకూ యింటి వాళ్ళకీ కలిపి ఒకటే...ఐనా పరవాలేదు. ఇంటివాళ్ళు మంచివాళ్ళలాగానే ఉన్నారు. ఈ మాత్రం సౌకర్యంగల యిల్లు దొరుకు తుందని మేము అనుకోలేదు...' అంటున్న మధుమతిలో 'ఈ యిల్లు నాకు నచ్చింది' అన్న సంతృప్తి తొంగి చూస్తోంది.

'పిల్లలెంత మంది?' ఎలాగో నవ్వు తెచ్చిపెట్టుకుంటూ అడిగింది రేఖ.

'ఇద్దరు. అదిగో ఆ పాప పెద్దది. దాని పేరు సుమతి. తరువాత అబ్బాయి

[illegible] మధుమతి.

రఘు కూడా నీరసంగానే ఉన్నాడు. రెండు ముక్కుపుటాలనుంచీ చీమిడి కారుతూ పెదవులదాకా వస్తుంటే పైకి దాన్ని పీల్చుకుంటున్నాడు. 'హైదరాబాద్ వచ్చిన దగ్గరనుండి పిల్లలకు జలుబు చేసింది, వీళ్ళు కొత్త కదా' అంటూ వాడి ముక్కును తన పమిట చెంగుతో తుడిచింది మధుమతి.

'వారింకా ఆఫీసునుండి రాలేదా. వచ్చే టైమయింది.' అన్నది బయటకు చూస్తూ.

'ఏ ఆఫీసులో ఉద్యోగం చేస్తున్నారు? ఏం ఉద్యోగం?' అడిగింది రేఖ.

'ప్రైవేట్ కంపెనీలో క్లర్కుగా పని చేస్తున్నారు. నెలకు నాలుగువందల జీతం' అంది మధుమతి.

ఐదు నిమిషాల్లో కాఫీ తీసుకువచ్చింది మధుమతి.

అది చూసి పిల్లలిద్దరూ 'అమ్మా నాకు కాఫీ!' అంటూ ఎగబడ్డారు.

'ఇప్పుడేగా మీరు త్రాగేరు. ఇలా అస్తమానం తాగుతారా?' అంటూ కసిరింది మధుమతి.

ఆమె [illegible] మూతే పెట్టి అవతలగా పెట్టింది. కాని రఘు మాత్రం 'కాఫీ కాఫీ' అంటూ మారాం చేస్తున్నాడు.

'పోనీ ఇవ్వండి కాసిని. రా, బాబూ, పోస్తాను' అంటూ పిలిచింది రేఖ.

'వద్దు. అలా మాటి మాటికీ యిస్తే ఆరోగ్యం చెడిపోతుంది' అన్నది మధుమతి.

'ఆరోగ్యం' అన్న తరువాత యింక రేఖకు కాఫీ యివ్వమని బుద్ధి కాలేదు.

మారాం చేస్తున్న బాబును వీపుమీద చరుస్తూ, గద్దిస్తూనే రేఖతో కబుర్లు చెప్పసాగింది మధుమతి.

అన్నీ సంసారపు గొడవలే! [illegible] కూరల ధరలు మండిపోతున్నాయట. [illegible] మధ్య టైఫాయిడ్ వచ్చింది. అప్పుడు చిన్న అన్నాలు పడలేదని నీరసుగా చెప్పింది మధుమతి — బాబు సరే సరి. వాడి ఆరోగ్యం [illegible] రోజులూ అంతంత మాత్రంగానే ఉంటుందట.

తనకి కాళ్ళమీద నీళ్ళు బాగా వచ్చేసిందిట. ఓ పూట అన్నం మానేద్దామా అంటే ఉపవాసం ఉంటే ఇంట్లో చాకిరీ చేసుకునే ఓపిక ఉండదుట. పైగా యిది చాలక నడుం నొప్పి ఒకటి. నవ్వారు మంచం మీద పడుకుంటే నడుం నొప్పి యింకా ఎక్కువ అవుతుందన్నాడుట డాక్టరు. అందువల్ల రోజూ తను నేలమీద చాప వేసుకుని పడుకుంటోందిట.

ఇంతలో మధుమతి భర్త ఆఫీసునుండి వచ్చేడు.

'ఈమె రేఖ' అంటూ పరిచయం చేసింది. తన ఉత్తరాలన్నీ చదివే ఉంటాడు. అందుకే అన్నీ ఎరిగినట్లే చూసి పలకరించేడు!



మధుమతిని చూసినప్పుడు ఎంత నిరుత్సాహం కలిగిందో, ఆమె భర్తను చూసేసరికి అంతకు రెట్టింపు నిరుత్సాహం కలిగింది రేఖకు.

మధుమతి భర్త అంటే సినిమా హీరోలా ఉంటాడనీ, గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్ కాలుస్తూ ఉంగరాల జుట్టుతో ఖరీదైన వాచీతో... ఏమేమో ఉంటాడని ఊహించుకున్న రేఖకు అతి సామాన్యంగా కాటన్ బట్టలు కట్టుకొని మామూలు వాచీ పెట్టుకుని ఉన్న రామమూర్తిని చూసేసరికి ప్రాణం ఉసూరుమనిపించింది. ఇంక మధుమతే నయం. అనుకుంది.

చీకటి పడేవరకు ఉండి 'మళ్ళీ వారం వస్తాను' అని లేచింది రేఖ.

భార్యా భర్తలిద్దరూ ఆమెను గేటు వరకు సాగనంపేరు. వాళ్ళ దగ్గర సెలవు తీసుకుని వెళ్తూ ఓసారి వెనక్కి చూసిన రేఖకు గేటుకున్న గున్నమాలికను, దాని ముందు పిల్లలను పట్టుకొని నిల్చున్న ఆ దంపతులను, తను చదువుకున్న రోడ్డు కిటికీపైపులా ఉన్న మురికి, చెత్త వెనకాలవి చూస్తుంటే మనసు ముక్కలైపోయింది.

మధుమతిని గురించి తను ఎంతగా ఊహించుకుంది! పెద్ద బంగళా, అల్సేషియన్ కుక్కలు, నౌకర్లు పక్కన లేక పోయినా అందమైన చిన్న యిల్లు, ఒక సోఫా సెట్టు, ఇంటి చుట్టూ చిన్న పూలతోటా గల యింట్లో ఆమె ఉంటే బాగుండుననుకుంది. పైగా తానక్కడ ఉన్న రెండు గంటలలోనూ సంసారాన్ని గురించే మాట్లాడింది తప్ప తన రచనలను గురించి యేమి మాట్లాడలేదు. ఒక్కసారి మాత్రం 'సామాన్య వ్రాయటానికి తీరిక ఉండటం లేదు' అన్నది. అంతే! ఆనాటి పరిసరాల్లో, ఆ యిరుకు గదిలో అంత మంచి ఆలోచనలు ఎలా వస్తాయో అనుకుంది.

కాని రేఖలోని ఆ నిరుత్సాహం చాలా సేపు ఆమెను కుంగదీయలేదు. 'ఆమె అందంగా లేకపోతేనేం? అందమన్నది భౌతికమే అని ఎందుకనుకోవాలి? ఆమె శరీరంలో లేని సౌందర్యం ఆమె మేధస్సులో ఉంది కదా' అనుకుంది.

'రచయిత్రి అయినంతమాత్రాన ధనవంతురాలు కావాలని ఎక్కడ ఉంది? [illegible]

ప్రతివారికి రక్షణ కావాలి



ఈ రక్షణ బాక్టీరియానుండి, చెమట వాసననుండి—మీరు, ఇతరులు సంకోచపడే అవస్థనుండి-
జీ-11 కూడిన సింథాల్ టాయిలెట్ పౌడరు మీకీ రక్షణలన్నీ ఇస్తుంది ఇవేకాదు—సువాసన...
సుమసుగంధము.

సింథాల్ —

దుర్గంధముల నుండి సంపూర్ణ రక్షణనిచ్చు టాయిలెట్ పౌడరు

Interpub GSP-6/72 Tel

[illegible]
పేదది అవుతుందా?' అని వరిపెట్టుకుంది.

ఏమైనా వింతగా వరిపెట్టుకుంటా మనుకున్నా ఆమెతో ఏమాటా అనలేకపోతున్నాకే ఉంది.

తరువాత ఆదివారం వాళ్ళ ఇంటికి వెళ్ళినప్పుడు బయట తీండలో బట్టలు ఆరవేసి ఉన్నాయ్. ఆ బట్టల్లో మధుమతి చీరకూడా ఉంది. ఆమె చీరకు రెండు చిరుగులున్నాయ్. ఆ చిరుగులను చూస్తూనే రేఖ గుండె కిందుకో కలుక్కుమంది. తాము కూడా ఏమంత ధనవంతులు కారు. చిరిగిన చీరలను కుట్టుకుని కాలేజీకి కట్టుకు వెళ్ళటం తనకేం కొత్త కాదు. కాని తన ఆరాధ్య రచయిత్రి కవిసం ఇంట్లోనైనా చిరిగిన చీర కట్టుకుంటుందన్న ఆలోచనను మాత్రం సహించలేకపోతోంది రేఖ మనసు.

భర్త కూడా ఆదివారం అవటంవల్ల ఇంట్లోనే ఉన్నాడు. దంపతులిద్దరూ రేఖను సంతోషంగా ఆహ్వానించారు. కబుర్లు చెప్పారు. తమకి చాలా దగ్గర బంధువుతో స్నేహితురాలితో మాట్లాడుతున్నట్టున్న వాళ్ళను చూసేక ఆమె మనసులో ముసురుకున్న ఆలోచనా మేఘాలు చాలావరకు చెల్లాచెదరై పోయినయ్.

రంగుల కల

వాళ్ళ ఆత్మీయత ఆమెను ముగ్ధురాలిని చేసింది.

తను ప్రొద్దున్న [illegible] కాని తాను చూసింది మధుమతి చెప్పు కాలితొడ్డు ఉన్న ఆ పేపర్లను చూసేక మళ్ళీ బాధనిపించింది రేఖకు.

'మీ రచనలమీద ఆదాయం - బాగా వస్తుందా?' అడిగింది రేఖ.

ఈ తెలుగుదేశంలో రచనలమీద ఆదాయం వస్తుందని ఊహించుకోవటం కన్నా తెలివితక్కువ మరొకటుండదు. ఏదో రచయితలన్నపేర్లు కుడవాలని వాళ్ళనెవరైనా ఇస్తారే తప్ప వాళ్ళిచ్చే పారితోషికం ఏ మూలకీ చాలవు' అంది మధుమతి.

'మధుమతి కిప్పుడున్నంత పేరు ప్రతిష్ఠలు కల రచయితగాని, రచయిత్రిగాని ఏ అమెరికాలోనో ఉన్నట్లయితే తన రచనల ద్వారా జీవితానికి సరిపడ్డ డబ్బును సంపాదించవచ్చు' అన్నాడు రామ్మూర్తి.

'కనీసం మధుమతి సేవకైనా ఇండియా ఒక్కసారిగా అమెరికా అయిపోతే బాగుండును' అనుకుంది రేఖ. అతనికి సినిమా రంగంలో కూడా నటీనటులకిచ్చే డబ్బులో పదోవంతు కూడా రచయిత కివ్వరని చెప్పి [illegible]
సామర్థ్యము తలమునకలై మరింత బాధపడి పోయింది.

'మనదేశం దౌర్భాగ్యమే అంత. మేధా సంపన్నులైన ఉపాధ్యాయులకు, రచయితలకు, సైంటిస్టులకు ఉచితంగా పోషణ లేదు. నల్లబజారులో వ్యాపారం చేసేవాళ్ళకు, కల్లబొల్లి కబుర్లు చెప్పే రాజకీయ నాయకులకు యిచ్చేపాటి గౌరవాన్ని కూడా వీళ్ళకివ్వరు' అన్నాడు రామ్మూర్తి.


మరో రోజు మధుమతి యింటికి వెళ్ళేసరికి లోపలినుండి మధుమతి అరుపులు, పిల్ల ఏడుపు వినబడి గుమ్మంలోనే నిలబడిపోయింది రేఖ.

'ఛీ! ఛీ! దరిద్రం ముండా! ఎన్నిసార్లు చెప్పినా అంతే కదా' అంటూ బడ బడ దెబ్బలు వేయటం, ఆ పిల్ల గట్టిగా ఏడవటం జరిగేసరికి వెంటనే లోపలికి వెళ్ళింది రేఖ.

వంట పనిలోనుంచి యువతులకు వచ్చినట్లు మధుమతి ఆకారమే చెబుతోంది.

'అయ్యో, ఎందుకలా కొడతారు? ఏం చేసింది పాపం?' అడిగింది రేఖ.

'బయట తిండలో పప్పులు ఎండపెడితే యిదిగో యిలా అందులో చెంబెడు నీళ్ళు పోసింది' అంది మరో ఐదు నిమి



ఆంధ్రప్రదేశ్ గవర్నరు సతీమణి శ్రీ హెచ్ సి శరీన్ మద్రాసులో కలుసుకున్న తెలుగు సినీప్రముఖులు సత్కారములు [illegible] వాణిశ్రీని కూడా చిత్రంలో చూడవచ్చు. (ఫోటో : [illegible])

యామిని కృష్ణమూర్తికి ప్రియమైన కాఫీ:



"నృత్య కార్యక్రమంతో అలసట చెందినప్పుడు, నా కాఫీకోసం నేను ఎదురుచూస్తాను. అవును తప్పకుండా! అది నెస్కాఫే-దానితో ఎంతో ఉత్తేజం కలుగుతుంది."



ఆమెకు తెలుసు కాఫీకి అలవడినవారికి తెలిసినట్లు. ఇతర ఇన్‌స్టంట్ కాఫీ లన్నిటికన్న నెస్కాఫే విశిష్టమని దానిని ప్రత్యేకం తనవంటి కాఫీ కాముకులకోసం తయారు చేశారని. అత్యుత్తమమయి 100% పరిశుద్ధమయిన దక్షిణాది కాఫీ గింజలతో



నెస్కాఫే

నెస్కాఫే ఎక్కువ ప్రియమైనవారికి అత్యంత ప్రియమైనది

ACIL-464-73145-TEL

రంగుల కలలు

చూడగా నలుగుతూ, పిల్లవంక తిరిగి తిరిగి చూస్తూనే ఉంది మధుమతి.

ఆ దృశ్యం రేఖకు చాలా కష్టాన్ని కలిగించింది. పిల్లలను దైవస్వరూపులుగా భావిస్తూ, రచయితలు వారిని ఎంతో ప్రేమగా చూస్తారని, చిన్నతనంనుండి కూడా పిల్లలకు తగినంత వ్యక్తిత్వాన్ని ఆపాదించి వాళ్ళను గౌరవిస్తారని ఆమె అభిప్రాయం. కాని మామూలు స్త్రీలందరి లాగానే మధుమతికూడా పిల్లలను చెడ్డ మాటలతో తిడుతుందనీ, కొడుతుందని తెలిసాక ఆమెకు చాలా బాధనిపించింది.

మర్నాడు ఆమె వెళ్ళేసరికి మధుమతి గోడకానుకుని చాపమీద కూర్చుని ఏదో కథ వ్రాస్తోంది. మధ్యమధ్య కాగితాలను లాగబోతున్న రఘుని వంటింట్లో గిన్నెలు సర్దుతున్న మునితిని గట్టిగా కేకలు వేస్తోంది. ఆమె పక్కనే అప్పడాలపిండి, పీట, కర్రా ఉన్నాయి.

'రండి కూర్చోండి. ఇవ్వాళ అప్పడాలు వత్తుదామనుకున్నాను. రాత్రి వ్రాయగా మిగిలిన కథ ఉంటే పూర్తిచేసి ఆ తరువాత వత్తవచ్చులే అని వ్రాస్తున్నాను' అంటూ లేచి కాగితాలను పెన్నును గూట్లో పెట్టింది.

అప్పడాల పిండంతా కలిపి వుంచింది మధుమతి.

అప్పడాలు వత్తుతూ మధ్యమధ్య పిల్లల్ని గదమాయిస్తూ, రేఖతో మాటాడింది మధుమతి.

'మిమ్మల్ని మా కాలేజి యూనివర్సిటీ వారు ఆహ్వానిద్దామనుకుంటున్నారు. నేను స్టూడెంట్సు యూనియన్ సెక్రటరీని' అంది రేఖ.

'అమ్మో, నేను కాలేజీకి రావటమే? అంతమంది ముందు మాట్లాడటమే నేను కాదు బాబు' అంది మధుమతి.

'పరవాలేదు. భయపడకండి — అందరూ ఆడపిల్లలేగా. మగవాళ్ళెవరూ ఉండరు.'

'ఆడపిల్లలైతేనేం, అందరూ చదువుకున్నవాళ్ళు. రేపో మాపో యూనివర్సిటీ డిగ్రీ పుచ్చుకోబోతున్నవాళ్ళు కూడాను.'

'డిగ్రీలిచ్చే విజ్ఞానంకన్న మీకు సా [illegible]



CHAITRA-BLS-6 TEL

రంగుల కల

చాలా తక్కువగానే తెలుసుకున్నారు. మీకు తెలిసినదాన్ని వ్రాతరూపంలో పెట్టినట్లే— మాట్లాడండి' అంది రేఖ.

'ప్లీజ్. నన్ను ఇబ్బంది పెట్టకండి. నాకసలు స్టేజిమీద నిలబడటానికే భయం' అంది మధుమతి గాభరాపడుతూ.

ఆ క్షణంలో మొదటిసారిగా మధుమతి అంటే చిన్నచూపు కలిగింది రేఖకు. తాను తనలో ఉన్నతంగా ఊహించుకున్న మధుమతి తనలాంటి అమ్మాయిముందు, మామూలు పాఠకులముందు భయపడుతోందంటే ఏమనుకోవాలి ?

కాని వెంటనే రేఖ మరోరకంగాకూడా ఆలోచించింది. పదిమందిముందూ వేదిక మీద నిలబడి మాట్లాడలేనంతమాత్రాన ఒక వ్యక్తిలో గొప్పతనం లేదని ఎలా అనుకోవటం ? ఆ మాటకివస్తే స్టేజిమీద నిలబడి మాట్లాడేవాళ్ళంతా గొప్పవాళ్ళేనన్న ఋజువేమిటి? ఒక్కొక్క మనిషిలోని గొప్పతనం ఒక్కొక్కరూపం వ్యక్తమవుతుంది. కొందరు గొప్పగా మాట్లాడతారు. కొందరు గొప్పగా వ్రాస్తారు. మరికొందరు ఈ రెండూ చేతకాకపోయినా గొప్పపనులు చేసి తమ గొప్పతనాన్ని ప్రదర్శిస్తారు.

అందరిలోనూ అన్నిరకాల గొప్పతనం ఉండాలని ఆశించటం తెలివి తక్కువ అని సరిపెట్టుకుంది రేఖ.

ఏది ఏమైనా నాలుగు నెలలు మధుమతితో స్నేహంచేసి ఆమె జీవితాన్ని పరిశీలించిన తరువాత రేఖకు చాలా ఆశాభంగమే కలిగింది.

తనలో అందంగా ఉంటుందనుకున్న రచయిత్రి అతిసామాన్యంగా ఉండటం, అందాల రాకుమారుడిని పెళ్ళాడి ఉంటుందనుకున్న ఆమె మామూలు గుమాస్తాను పెళ్ళాడటం. పిల్లల్ని కథల్లో ఉన్నంతగా తీర్చిదిద్దుతుందనుకున్న ఆమె మామూలు స్త్రీలా వాళ్ళమీద విసుక్కోవటం, కొట్టటం, చల్లగాలిలో వెన్నెల రాత్రిళ్ళలో తోటలో సంధ్యాసమయాన ప్రియునితో ఊహాలోకాల్లో తేలిపోయే క్షణాలలో కవితలు వ్రాస్తుందనుకున్న రచయిత్రి అప్పడాలు వత్తుతూ, పిల్లాడి చీమిడి ముక్కును పమిటచెంగుతో తుడుస్తూ, మధ్య మధ్య టైము చిక్కినప్పుడల్లా కథలు వ్రాస్తుందనీ, ఎక్కడో జనవాసాలు లేని ఒక ప్రశాంత ప్రదేశంలో కుటీరంలాంటి యింట్లో, నివసిస్తుందనుకున్న రచయిత్రి మురికి కాలవల మధ్య చెత్తాచెదారం గల రోడ్డు పక్కన ఉండే ఒక పెంకుటింట్లో ఉండటం; ఎప్పుడూ ఎవరు వెళ్ళినా సాహిత్యాన్ని గురించి, కళలను గురించి మాట్లాడుతుందనీ, విజ్ఞానదాయకమైన చర్చలతోనే కడుపునింపుకుంటుందనీ ఊహించుకున్న ఆమె కేవలం కూరగాయల ధరలను గురించి పాలలో నీళ్ళను గురించి సీరియస్‌గా మాట్లాడటం ... అన్నీ రేఖకు ఆశ్చర్యంతో పాటు బాధనుకూడా కలిగించినయ్.

మధుమతి దగ్గర తగినంత చనువు ఏర్పడటంవల్ల తను ఆమెను గురించి ఎలా ఊహించుకున్నదీ, ఆ ఊహలు ఎలా తల్లక్రిందులయిందీ తనకి దానివల్ల ఎంత ఆశాభంగం కలిగిందీ అన్నీ చెప్పింది రేఖ.

విని నవ్వింది మధుమతి. 'ఇంద్రధనుస్సు ఎందుకంత అందంగా ఉంటుందో తెలుసా? అది మెరిసేది ఆకాశంలో కనుక, అంతే కాదు. అన్ని రంగులున్నా సామాన్యపరిస్థితుల్లో తెల్లగానే కనపడే కాంతి కిరణాలలా ఎన్ని విశిష్ట లక్షణాలున్న వ్యక్తులైనా నిత్య జీవితంలో అతిసామాన్యంగా ఉండక తప్పదు రేఖా! రచయిత్రిగా నా మేధస్సు ఎలాంటిదైనా వ్యక్తిగా నా జీవితం అతి సామాన్యమైనది. నా రచనల్లో నాలోని రచయిత్రిని మాత్రమే చూడగలిగేవు. ఇప్పుడు నాలోని స్త్రీని చూస్తున్నావు. అందుకే నీకింత బాధగా ఉంది' అన్నది.

ఆమె మాటలు వింటుంటే ఆమెను కేంద్రంగా తీసుకుని అల్లుకున్న కలల తాలూకు రంగులన్నీ ఒక్కొక్కటిగా కరిగిపోతున్నట్లు అనుభూతి కలిగింది రేఖకు. ●

ఒక్క పైస ఖర్చుతో 1 చీరగాని లేక 3 చొక్కాలుగాని మంచుకన్న తెల్లగా చెయ్యటం కోసం

మాక్సిమ్*

అన్ని బట్టల కోసం బాగా పనిచేసే వైట్‌నర్

ఇది ఎంత పొదుపో!

ఏ బట్టనైనా సరే కొత్తదానిలాగ తెల్లగా చెయ్యాలంటే సగటు ఒక్క చుక్క మాక్సిమ్ చాలు. ఇది మీకు తెలుసా? ఒక మాక్సిమ్ సీసాలో సుమారు 1200 చుక్కలుంటాయి! అంటే మాక్సిమ్ అన్నిటికన్న పొదుపైన ఘనీభూతమైన నీలపు ద్రవం యీ వైట్‌నర్. ఈ ప్లాస్టిక్ సీసాకి ప్రత్యేకంగా 'డ్రాపర్' ఉండటం వలన, యిది మరింత పొదుపు. ఎందువల్లనంటే, 'డ్రాపర్' వలన కావలసిన దానికన్న ఒక్క చుక్క కూడా వృధా కాదు. అందువలన, పొదుపు అవటం మాటే కాకుండా, బట్టలకు నీలపు రంగురాదు.


- 'టెరిన్' ✓
- 'టెరిన్'/కాటన్ ✓
- నైలాన్ ✓
- ఊలు ✓
- సిల్కు ✓
- నూలు ✓

అన్ని రకాల బట్టల కోసం

మాక్సిమ్ మీరు అన్ని రకాల బట్టల కోసం వాడవచ్చు నిరభ్యంతరంగా. 'టెరిన్', 'టెరిన్'/కాటన్, నైలాన్, ఊలు, సిల్కు, యింకా నూలు, మరి ఏ యితర బట్టలనైనా సరే మాక్సిమ్ ఎంత తెల్లగా చేస్తుందంటే, అవి కొత్త వాటిలాగ కనిపిస్తాయి. అది గాకుండా, మాక్సిమ్ వాడటం వలన బట్టలపై మచ్చలాంటివి పడవు.

వాడటం ఎంతో వీలు:

మాక్సిమ్ వాడటం ఎంతో వీలు. మొదట బట్టల్ని సబ్బుతోగాని లేక డిటర్జంట్‌తోగాని బాగా ఉతికి, బాగా జాడించండి. తరువాత, ఒక బాల్చీ (5 లీటర్లు) మంచి నీళ్ళలో 10–15 మాక్సిమ్ చుక్కల్ని కలపండి. (బట్టలు బాగా మురికిగా ఉంటే మరి కాసిని ఎక్కువ మాక్సిమ్ చుక్కల్ని కలపండి.) తరువాత, బట్టల్ని 10–15 నిమిషాల వరకూ నాననియ్యండి. మళ్ళా పిండి, జాడించకండి. బట్టల్ని ఎండటం కోసం ఆరవెయ్యండి.



మాక్సిమ్ పైన మీరు పెట్టిన ప్రతి పైస ఖర్చూ ఫలితం రూపంలో మీకు ముడుతుంది.



*Regd. T.M. Geoffrey Manners & Co. Ltd.

ఉత్తరాలు

(2వ పేజీ తరువాయి)

బహుశా 'ఢిల్లీ' అని ఉండడం కేవలం అచ్చు పొరపాటా? లేక ఢిల్లీలో కూడా తాజ్ మహల్‌లాగే కనిపించే ముంతాజ్ సమాధి ఇంకొకటి వుందా? పత్రికాముఖంగా ఈ సంశయం తీర్చగోరుతున్నాము.

వేదాల రామకృష్ణశాస్త్రి (మదరాసు)

* 'ఆగ్రా' అని ఉండవలసింది—సం॥

విద్యారంగం

నేటి విద్యార్థులను, చదువులను చూస్తుంటే నాకు చెప్ప లేనిబాధ కలుగుతోంది. గమ్యంలేనిచదువు శూన్యమైన ఉద్యోగావకాశాలు. ప్రతివిద్యార్థి ఏది చదవాలో ఏం చేయాలో అంతుబట్టని అగమ్య గోచరమైన సందిగ్ధంగా అనిపిస్తుంది ప్రస్తుత కాలం.

నగరంలోని సిటీ బస్సులనిండా ఉదయం పూట స్కూళ్ళకి పరిగెత్తే విద్యార్థులే. ఒకటవక్లాసు కుర్రవాడికి వాడికంటె బరువైన పుస్తకాలపెట్టె. ప్రైవేటుబడులలో చిన్న పిల్లలు పుస్తకాల సంచులను వీపులకు కట్టుకుని, బస్సులలో పడిగాపులు పడటం చూస్తుంటే చాల జాలివేస్తుంది వీళ్ళు ఏం చదువగలరు? ఏం చేయగలరు? అనిపిస్తుంది. విద్యారంగాన్ని పాడు చేసింది కేవలం ప్రభుత్వమే. చిన్న పిల్లలకు మోపెడు పుస్తకాలను అంటగట్టి వాళ్ళకి శారీరక మానసిక శ్రమను కలిగిస్తే స్టాండర్డు ఎడ్యుకేషన్ అందించినట్లవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఒక బిడ్డను చదివించాలంటే తల్లిదండ్రులకు ఎంత వ్యయప్రయాసలు కలుగుతున్నాయో పాలకవర్గం గుర్తించాలి. ఇంతటి చండాలమైన విద్యారంగం ప్రపంచంలో మరే దేశంలోను లేదేమో అనిపిస్తుంది నాకు.

—పి. రాజ్. శంకర్, (హైదరాబాదు)

సమస్యలు - వివాదాలు

ఈనాటి పరిస్థితులలో భారతదేశమును అన్నియో గదు, సమస్యలే! అయినా ప్రతిని ఎదుర్కొనే వాళ్ళున్నారు, ఎదుర్కొనివాళ్ళున్నారు. ' ' చివరికి ఇట్టే పోయిన వాళ్ళున్నారు. అయితే దీనికంతటికీ కారణం ఏమిటి? అన్నది ప్రశ్నగానే ఉండి వస్తుందేమో? అసలు కారణం ఏమిటి? "పౌష్టికం" అనువు అనువునుండీ పారిపోయిందా? "గరీబీ హటావో" అను పిలుపెత్తి పాటారే! అసలు ఎక్కడుంది వివాదం?

—గుండేటి గంగాధర్, (జనవాడ ఆగ్యారం)

ప్రశ్నోత్తరాలు

—కె. రామలక్ష్మి—

ప్రేమ అన్నిటికన్నా తల్లి ప్రేమ—పతి ప్రేమ (స్త్రీకి భర్త ప్రేమ) అయితే ఈ రెండింటిలో ఏది గొప్ప ?

రెండూ గొప్పవని తేల్చారు కదా? తాటుపేసి తీస్తే తేలిపోతుందికా, యీ రెండింటిలో ఏది గొప్పదో?!

కె. జి. వి, తుని

మీ సమాధానములలో అహంభావంతో కూడిన స్త్రీజాతి అభిమానం ఎక్కువగా కనబడుతుంది. కాదనగలరా ?

కాదనడం ఎందుకు—అది నిజమైతే! బియాన్ ప్రౌడ్ టుబి ఎ వుమెన్!

యు. వి., కొత్తగూడెం

స్త్రీకి చదువు ముఖ్యంగా అవసరం అంటాను—ఉద్యోగం చేయకపోయినా.

చదువు ఒక్కటే కాదు. అవసరం అయితే తన కాళ్ళమీద తాను నిలబడగలనన్న ఆత్మవిశ్వాసం కూడా అవసరం అందుకే ఉద్యోగం చేయక పోయినా—చేయగల నేర్పు కల్గి వుండాలి ప్రతిస్త్రీ.

జె. ఎస్. ఆర్, చింతాడ

నాకు తెలిసిన పరిచయస్తులు 'ఏమయ్యా పెండ్లి చేసుకున్నావు — చంపేసావయ్యా చదువుకున్న భార్యను పెళ్ళి చేసుకున్నావా?' అని ప్రశ్నిస్తున్నారు. చదువుకున్న భార్య అంటే మగవారికి భయం ఎందుకు ?

అది భయంకాదు. కొంతమంది చదువుకున్న భార్యలు—చెప్పుకింద పడివుండరని మీ స్నేహితుల భయం ఎక్కువయిందని నెల్లిన చెప్పేదిమ్మ చింపినా, బదులు చెప్పేందుకు రోడ్డుమీదికి యీడ్చి తన్నినా యీనాడు పడివుండే ఆడవాళ్ళు అరుదు యీ మాత్రం ఆత్మగౌరవం కాపాడు కుందుకు తావ్రతయ పడ్డానికి ఆడది చదువుకున్నదే కానక్కరలేదు. చీప్గా నెత్తురూ వున్న దంపతేచాలు భార్యాభర్తల మధ్య చదువుసంధ్యలు అడ్డురావు సార్, సంస్కారం అడ్డు వస్తుంది ఇద్దరికీ స్వా దయత, ఆత్మీయత, అనురాగం గౌరవంవుంటే చదువుకోని భర్త అయినా ఫరవాలేదు.-మీ స్నేహిత వర్గంలాంటి విషచక్రం వేధించకుండా వుంటే హాయిగా బ్రతుకుతారు

కె. ఆర్, హైద్రాబాదు

అక్కయ్యా, మనిషికి బాధ లేకుండా వుండాలంటే ఎలా ?

అప్పుడు మనిషి చచ్చిపోయి వుండాలి—సౌఖ్యంలోనూ, దుఃఖంలోనూ, ధనంలోనూ దారిద్ర్యం లోనూ మనిషికి బాధ తప్పదు

పి. వి. ఆర్. కె. హైద్రాబాదు

కుటుంబ నియంత్రణని విద్య లేన్నా కలవారు ఆచరించి సుఖపడుతున్నారు. అనిలేని కూలిజనం క్రుంగిపోతున్నారు వారికి అర్థమయ్యేలా చెప్పి ఆచరింప చేసే వారు కనపడ్డం లేదు..

ఎందుకు కనపడ్డం లేదు? ఎక్కువెడ్డ ప్రభుత్వ శాఖ వుంటే! కాని వారి పద్ధతులు — అర్థంలేనివి. జీవితం అంటే ఏమిటో తెలియని కన్నెపిల్లలని, వృద్ధ కన్యలని కుటుంబ నియంత్రణా పథకాలు వివరించ డానికి వినియోగిస్తే ఎలా? జీవితం పట్ల ఆసక్తి, ఆశావాదం, దూరదృష్టి కల స్త్రీలని తగిన గౌరవ వేతనాలిచ్చి — యీ పనికి వినియోగించాలి వారు — ఒక్కొక్కసారి కొంతమంది స్త్రీలను కూడకట్టి మామూలుగా — సాటి స్త్రీగా, వారి బాగోగులు కోరే వ్యక్తిగా— వారితో మార్చుని కుటుంబనియం త్రణ విషయాలు చర్చించాలి నిరక్షరాస్యుల మన స్సులో— ఎన్నో సిరికితనాలు, మూఢనమ్మకాలు వుం టాయి. ముందు వాటి పట్టు సడలించే ప్రయత్నాలు చెయ్యాలి. తరవాతే — బోధన. దీర్ఘకాలిక ప్రణాళి కలు వేసి పనిచేయాలి గాని సినీ నాటకాలాడి కాదు.

డి. వి. ఆర్, మామిడిపల్లి

మీ జీవితంలో మరవ్వరాని సంఘటన అంటూ ఏమైనా వుందా ?

ఉంది. ఓసారి రేడియోస్టేషనుకి టాకు యివ్వ డానికి వెళ్ళాను — టాకు పట్టుకెళ్ళకుండా! (ఇది మరవ్వరాని సంఘటన అంటారా? మతిమరుపు అంటారా? మరి మీ యిష్టం.) ●

ఆంధ్రసచిత్రవారపత్రిక

1973 దీపావళి కథల పోటీ!

రు. 3,000 బహుమతులు

ఇంకా రు. 2,250 ప్రత్యేక బహుమతులు

గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఆంధ్రసచిత్ర వారపత్రిక దీపావళి కథలపోటీని నిర్వహిస్తున్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. పోటీకి వచ్చిన కథలలో ఆరింటిని ఉత్తమ కథలుగా ఎన్నుకుంటాము. ఈ కథలలో ఒక్కొక్కదానికి రు. 500 ల చొప్పున బహుమతి యిస్తాము. ఈ బహుమతుల పంపిణీ బాలట్ నిర్వహణకి ముందే జరుగుతుంది ఉత్తమంగా ఎన్నికైన ఆరుకథలని దీపావళి ప్రత్యేకసంచికలో ప్రచురించడానికి ప్రయత్నిస్తాము.

పాఠకుల నిర్ణయం: బాలట్ పోటీ

దీపావళి ప్రత్యేక సంచికలో అచ్చు అయిన 6 కథలలో ఏవి ఉత్తమమైనవో పాఠకులు నిర్ణయించడానికి ఒక బాలట్‌ని ఏర్పాటు చేస్తాము. పాఠకులకి ఈ బాలట్ ఆసక్తికరంగా ఉండటానికి బాలట్—పోటీని కూడా ఒకదానిని నెలకొల్పుతాము. ఈ పోటీ వివరాలు బాలట్ ప్రకటనతోపాటు దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురిస్తాము! పాఠకులచే నిర్ణయింపబడిన వరుసలో మొదటిదిగా ఎన్నికైన కథకి రు. 500, రెండవదిగా ఎన్నికైన కథకి రు. 450, మూడవదిగా ఎన్నికైన కథకి రు 400, నాలుగవదిగా ఎన్నికైన కథకి రు. 350, అయిదవదిగా ఎన్నికైన కథకి రు. 300, చివరి కథకి రు. 250 ప్రత్యేక బహుమతులుగా యిస్తాము. రచయితలందరూ సహకరించి ఎప్పటిలాగే ఈ సంవత్సరం ఈ దీపావళి కథల పోటీని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

నిబంధనలు

1. కథలు ఇంతకుముందు ప్రచురణకాని స్వంత రచనలై ఉండాలి. ప్రతికథతోపాటు రచయిత అది తన స్వంత రచనేనని, దేనికీ అనువాదంకానీ, అనుకరణకానీ కాదని హామీ రాసిపంపాలి. ఈహామీలు వేరే కాగితంపై కాకుండా కథ వ్రాత ప్రతిమీదనే రాసి ఉండాలి.
2. కథలు తెలుగువారి జీవితానికి సంబంధించి ఉండాలి.
3. వ్రాతప్రతిమీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా రాయాలి. కాగితానికి ఒక వైపు మాత్రమే సిరాతో రాయాలి. రచయిత పేరు, పూర్తి చిరునామా కూడా వ్రాతప్రతిమీద స్పష్టంగా రాయాలి. రచనలు 12 అరటావు (ఎక్సర్‌సైజు నోట్‌బుక్‌కి రెండు రెట్లు) పేజీలకి మించరాదు.
4. కవరుమీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా రాయాలి. పోటీకి రచనలు 'సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, 7, తంబు చెట్టి స్ట్రీట్, మదరాసు—1'కి పంపాలి.
5. పోటీ గడువు తేదీ 22—9—1973. ఆ తర్వాత మా కార్యాలయం చేరిన కథలని మామూలుగా ప్రచురణకి పరిశీలిస్తాము.
6. పోటీలో బహుమతి పొందిన 6 కథలని ఆంధ్ర సచిత్ర వార పత్రిక 'దీపావళి ప్రత్యేక సంచిక'లోనే ప్రచురించడానికి ప్రయత్నిస్తాము.
7. 6 ఉత్తమ కథల ఎన్నికకి సంబంధించిన తుది నిర్ణయం ఆంధ్ర సచిత్ర వార పత్రిక సంపాదకునిదే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపటానికి వీలు ఉండదు.
8. బాలట్‌తోపాటు ఎటువంటి పోటీ నెలకొల్పబడినా ఆ పోటీకి సంబంధించిన తుది నిర్ణయాలన్నీ ఆంధ్ర సచిత్ర వార పత్రిక సంపాదకుడివే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపటానికి వీలు ఉండదు.
9. కథల వ్రాత ప్రతులని ఏటువంటి సందర్భంలోనూ తిప్పిపంపటానికి సాధ్యంకాదు. (అందుచేత కథల పోటీలో పాల్గొనేవారు తపాలా బిళ్లలు అతికించిన స్వంత చిరునామా కల కవర్లు పంప నవసరంలేదు.)
10. పోటీకి సంబంధించిన ఏ విషయం గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. పోటీలో బహుమతి పొందక మామూలుగా ప్రచురణకి స్వీకరించిన కథల రచయితలకి ఆ విషయం ప్రచురించేముందు తెలుపుతాము.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1, and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.